# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 16, జూలై 2023 | 16 పేజీలు



## రైతు భీమాలో ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ పమేలా



16లో...

## పక్కా స్కెచ్‌తో నల్లగొండలో

# కారు పాగా





- అభ్యర్థుల వేటలో విపక్షాలు
- వామపక్షాల విశ్వప్రయత్నం
- బిజెపిలో గందరగోళం
- ఈసారి సత్తా చాటేదెవరు..?

**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికలలో కూడా నల్లగొండలో తమదే గెలుపు అంటోంది బిఆర్ఎస్. నల్లగొండలో మరోసారి సత్తా చాటేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. తొలిసారి కాషాయజెండా ఎగురవేయాలని కమలనాధులు తమ తమ వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. నల్లగొండ 2018లో తొలిసారి గులాబి జెండా ఎగురవేసిన నియోజకవర్గమిది. రాష్ట్రంలో తెలంగాణవాదం బలంగా వీచిన సమయంలోనూ నల్లగొండలో మాత్రం కాంగ్రెస్ కంచుకోట చెక్కు చెదరలేదు. కానీ 2018లో మాత్రం పక్కా స్కెచ్‌తో నల్లగొండలో కారు పాగా వేసింది. అభ్యర్థి ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించడంతోపాటు గెలిపిస్తే దత్తత తీసుకుంటానని స్వయంగా సిఎం కెసిఆర్ ప్రకటించి నియోజకవర్గ ప్రజలను తమవైపు తిప్పుకున్నారు. వచ్చే ఎన్నికలలో కూడా తమదే గెలుపు అంటోంది బిఆర్ఎస్. విపక్షాలలో వర్గపోరు అధికార పార్టీకి కలిసొచ్చేలా కనిపిస్తోంది. నల్లగొండలో మరోసారి సత్తా చాటేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. ఇటు తొలి సారి కాషాయజెండా ఎగురవేయాలని కమలనాధులు తమ తమ వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే నల్లగొండ జిల్లా కేంద్రం మరో ఎత్తు. 1985లో ఎన్‌టిఆర్ పోటీ చేసి గెలిచిన నియోజకవర్గాలలో నల్లగొండ ఒకటి. నల్లగొండ నియోజకవర్గం మొదట కమ్యూనిస్ట్‌లకు అనుకూలంగా ఉండగా..

2లో...

## ఇక చికిత్స వివరాలు

# ఆన్‌లైన్‌లో




- రోగి చికిత్స వివరాలు ఆధార్‌తో అనుసంధానం
- 'ఇ-శుశ్రుత్‌లో వివరాలు నిక్షిప్తం
- వైద్యుల మొబైల్‌లోనూ ప్రత్యేకంగా 'ఇ-శుశ్రుత్ యాప్

**ప్రభాతవార్త-నల్లగొండ :** ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే వారి వివరాలను 'ఆధార్'తో అనుసంధానం చేయడంతో పాటు వారి వేలిముద్ర (బయోమెట్రిక్) నమోదు చేస్తున్నారు. దీంతో రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆన్‌లైన్‌లో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించిన 'ఇ-శుశ్రుత్' లో వివరాలు నిక్షిప్తం అవుతున్నాయి. సదరు వ్యక్తి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే 'ఆధార్' నంబర్‌తో గతంలో అతను పొందిన చికిత్స వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో వారికి వైద్య సేవలందించడం వైద్యులకు సులభతరం అవుతోంది. ఇప్పటివరకు కేవలం ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులకే

వివరాలు 2లో..

## ఇంటర్ అడ్మిషన్లకు పాట్లుపడుతున్న లెక్చరర్లు

- జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- ఇప్పటి వరకు చేరిన 1000 మంది విద్యార్థులు
- కొనసాగుతున్న లెక్చరర్ల ప్రచారం
- 2 వేల మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యం




2లో...

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల ప్రచారం కొనసాగుతుంది. అడ్మిషన్లకై నానా పాట్లు పడుతున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఎక్కువ శాతం కార్పోరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేరడంతో ప్రభుత్వ కళాశాలల్లో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరలేదు.

## పక్కా స్కెచ్‌తో నల్లగొండలో కారు పాగా..

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత కాంగ్రెస్‌కు కంచుకోటగా మారింది. 1952లో ద్విసభ నియోజకవర్గంగా ఉన్న నల్ల గొండ 1957నుండి అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడింది. నల్లగొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ 7పర్యాయా లు విజయం సాధించగా తెలుగుదేశం మూడుసార్లు, పిడిఎఫ్ కలుపుకొని వామపక్షాలు నాలుగుసార్లు, స్వతంత్రులు ఒకసారి విజయం సాధించారు. గత ఎన్నికలలో మొదటిసారి నల్లగొండ నియోజకవర్గంపై గులాబి జెండా ఎగిరింది. 2018 ఎన్నికలలో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన కంచర్ల భూపాల్‌రెడ్డి అప్పటి వరకు ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై భారీ మెజార్టీతో సంచలన విజయం నమోదు చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 2,24,458 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,10,222, కాగా మహి ళ ఓటర్లు 1,14,211 మంది ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గపరిధిలో నల్లగొండ, తిప్పర్తి, కనగల్‌తోపాటు మాడ్గులపల్లి మండలంలో పలు గ్రామాలున్నాయి. గత ఎన్నికల సమయంలో సిఎం కెసిఆర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించడంతోపాటు అభివృద్ధి విషయంలో కొత్త పుంతలు తొక్కేలా చర్యలు తీసుకున్నారు. పేరుకు జిల్లా కేంద్రమైనా ఆది నుంచి నల్లగొండ పెద్దగా అభివృద్ధి చెందలేదు. 2018 ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు తర్వాత సిఎం కెసిఆర్ నల్లగొండ పట్టణంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆ తర్వాత నల్లగొండ రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుతాయనే అభిప్రాయం స్థానికుల్లో ఉంది. జిల్లా కేంద్రానికి మెడికల్ కాలేజీ మంజూరు కాగా అది నిర్మాణంలో ఉంది. ఐటి టవర్స్, పట్టణవ్యాప్తంగా సుందరీకరణ పనులు, రహదారుల విస్తరణ, పార్కుల అభివృద్ధి, జిల్లా కేంద్రవాసులకు దీర్ఘకాల సమస్యగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లియరెన్స్ వంటి సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అధికార పార్టీకి అసమ్మతి బెడద నల్లగొండ నియోజకవర్గంలో సిఎం కెసిఆర్ చొరవతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఓవైపు పాజిటివ్‌గా ఉంటే ..మరోవైపు సొంత పార్టీలోని అసమ్మతి బెడద సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ఇబ్బందిగా మారింది. ద్వితీయ స్థాయి నేతలు పలువురు ఎమ్మెల్యే కంచర్ల తీరుపట్ల గుర్రుగా ఉన్నారు. ఉద్యమ నేతలు సైతం అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా బోనగిరి దేవేందర్, పంకజ్‌యాదవ్ వంటి ఉద్యమకారులకు పార్టీ పదవులు ఇచ్చి అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం చేసినా సీనియర్ నేత చకిలం అనిల్‌కుమార్ పార్టీకి రాజీనామా చేయడం బిఆర్ఎస్‌లో చర్చనీయాంశంగా మారింది. కౌన్సిలర్ పిల్లి రామరాజు ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా సొంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుండటం బిఆర్ఎస్ వర్గాలను కలవరపెడుతుంది. నల్లగొండ నుంచి టికెట్ ఆశిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడకిషన్‌రెడ్డి ఉద్యమకారులను, సీనియర్ నేతలను కలుస్తూ వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో నల్లగొండ నుంచి కచ్చితంగా పోటీ చేస్తానని ఇటీవలే బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన చకిలం అనిల్‌కుమార్ ప్రకటించారు. మరోవైపు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి కూడా నల్లగొండ టికెట్ ఆశిస్తున్నారు. అందుకే వివిధ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే సిట్టింగ్‌లకే దాదాపు సీటు ఖాయం అన్న సిఎం కెసిఆర్ ప్రకటనలతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వర్గం ధీమాగా ఉంది. అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండగానే పలువురు నేతలు ఢీ అంటే ఢీ అనే స్థాయిలో పోటీపడుతుండటంతో బిఆర్ఎస్ రాజకీయం రసవత్తరంగా ఉంది.

### అభ్యర్థుల వేటలో విపక్షాలు..

నల్లగొండ నియోజకవర్గంలో అధికార పార్టీ పరిస్థితి ఇలా ఉంటే విపక్షాల తీరు మరింత రంజుగా ఉంది. కనీసం అభ్యర్థి ఎవరని చెప్పే స్థాయిలో విపక్షాలు లేవు. ఇదే అధికార పార్టీకి బలంగా.. అస్త్రంగా మారింది. నియోజకవర్గం చాలాకాలంగా కాంగ్రెస్ కంచుకోటగా ఉంది. ఆ పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇక్కడ నుండి సుమారు 20సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. గత ఎన్నికలలో కంచర్లభూపాల్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత నుంచి నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనే అపవాదును కోమటిరెడ్డి ఎదుర్కొంటున్నారు. భువనగిరి ఎంపిగా విజయం సాధించిన తరా్వత నల్లగొండకు చాలా అరుదుగా వెంకటరెడ్డి వస్తున్నారు. అయితే మునుగోడు ఉప ఎన్నికల సమయంలో పార్టీ మారిన తన తమ్ముడు రాజగోపాల్ రెడ్డికి మద్దతివ్వాలంటూ కాంగ్రెస్ క్యాడర్‌కు చేసిన కాల్ బయటకు రావడం, ఆ తర్వాత పార్టీపై పలుమార్లు చేసిన వ్యాఖ్యలు .. ఇటీవల తాను నల్లగొండ నుంచే పోటీ చేస్తానని చెప్పినా...ఏ పార్టీ అనేది ఎన్నికల సమయంలోనే చెపుతానన్న పరిణామాలతో నియోజకవర్గంలో కోమటిరెడ్డి ప్రతిష్ట మసకబారింది. ఇదే సమయంలో కాంగ్రెస్ ద్వితీయ స్థాయి నేతలుగా ఉన్న దుబ్బాక నరసింహారెడ్డి వంటివారు టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో తాము కూడా టికెట్ రేసులో ఉన్నామని చాటుకుంటున్నారు దుబ్బాక నర్సింహారెడ్డి. ఏదైమైనా తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండను కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టించుకోవడం లేదనే అభిప్రాయం క్యాడర్‌లోకి బలంగా వెళ్లింది. వచ్చే ఎన్నికలలో తమ పార్టీని నడిపించే నేత ఎవరనేది తెలియక కాంగ్రెస్ క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు.

### బిజెపిలో గందరగోళం..

ఇక వచ్చే ఎన్నికలలో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామేనని ప్రచారం చేసుకుంటున్న బిజెపి పరిస్థితి సైతం నియోజకవర్గంలో గందరగోళంగా ఉంది. వివిధ సమస్యలపై పోరాటం చేస్తూ క్యాడర్‌ను కదిలిస్తున్నా..ఆ పార్టీలో గ్రూప్ తగాదాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ సందర్భాలలో జరుగుతున్న ఘటనలపై వెంటనే పార్టీ క్యాడర్‌ను కదిలిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ నియోజకవర్గవ్యాప్తంగా చేపట్టిన బైక్ యాత్రకు రాష్ట్ర పార్టీ నుంచి ఈటెల రాజేందర్, రఘునందన్‌రావులు హాజరుకాగా, టికెట్‌ను ఆశిస్తున్న ప్రైవేట్ వైద్యుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి వివిధ కార్య క్రమాల పేరుతో బిజెపి కార్యకర్తలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలతోపాటు స్థానిక సమస్యలపైనా ఆందోళనలు నిర్వహిస్తూ రాష్ట్ర పార్టీకి దగ్గరయ్యారు వర్షిత్‌రెడ్డి. దీంతో వచ్చే ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఎవరవుతారనేది క్లారిటీ లేదనే చెప్పాలి. అభ్య ర్థి విషయంలో బిజెపి కూడా చివరి వరకు సస్పెన్స్ కొనసాగించే అవకాశం ఉంది.

### వామపక్షాల విశ్వ ప్రయత్నం..

నల్లగొండ నియోజకవర్గంలో ఇతర పార్టీలు కూడా తమ తమ ప్రయత్నాల్లో ఉన్నాయి. ఆదిలో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న నల్లగొండపై మరోసారి ఎర్రజెండా ఎగురవేసేందుకు వామపక్షాలు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి. ఇప్పటికే వివిధ ప్రయోగాలు చేసిన సిపిఎం భారీగా ఓటుబ్యాంక్‌ను నష్టపోయింది. ఈసారి కూడా ప్రయోగాలు చేస్తారా .. లేక వేరే పార్టీకి మద్దతిస్తారా అన్నది తేలాల్సి ఉంది. బిఎస్‌పి నుంచి పలువురు న్యాయవాదులు పోటీ పడుతున్నారు. వైఎస్సార్‌సిపి, ఆమ్ ఆద్మీ ప్రభావం పెద్దగా లేదు. టిడిపి క్యాడర్ అంతా ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెంట రావడంతో ఆ పార్టీ అసలు పోటీ చేస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. మొత్తానికి నల్లగొండ నియోజకవర్గంలో అన్ని పార్టీలకు అసమ్మతి, ఆశావాదులు బెడద తప్పడం లేదు. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు అసంతృప్తితో అధికార ఎన్నికలను ఎదుర్కోనేందుకు సిద్దమవుతుండగా .. తమకేం తక్కువ అన్నట్లుగా విపక్షాల పరిస్థితి ఉంది. గతంలో ఎన్నడు లేని విధంగా చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలతో పాటు విపక్షాల్లో నెలకొన్న గందరగోళం తమకు అనుకూల అంశమని అధికార పార్టీ అంచనా వేస్తుంది. ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యే అనే అంశం తప్ప అధికార విపక్షాలలో వచ్చే అభ్యర్థి ఎవరనేది ఎన్నికల వరకు సస్పెన్స్‌గానే ఉండే అవకాశం ఉంది.

## ఇంటర్ అడ్మిషన్లకై పాట్లుపడుతున్న లెక్చరర్లు

మొదటి పేజీ తరువాయి

దీంతో లెక్చరర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వీస్ క్రమబద్ధీకరణ జరిగిన నేపథ్యంలో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరకపోవడం వారిని కొంత మేరకు నిరుత్సాహానికి గురి చేస్తుంది. అయినప్పటికీ ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తున్నారు. మే 15 నుండి జూనియర్ కళాశాలల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం జూన్ 1న జూనియర్ కళాశాలలు పున: ప్రారంభమయ్యాయి. నాటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తూ 50 శాతం మేరకు విద్యార్థులను ఇంటర్మీడియెట్‌లో జాయిన్ చేయించారు. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్, నెమ్మికల్లు, నడిగూడెం, నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో నేటి వరకు రెగ్యులర్, వృత్తివిద్యా కోర్సుల్లో 1000 మంది విద్యార్థులు అడ్మిషన్ అయినట్లు జిల్లా ఇంటర్మీయెట్ విద్యాశాఖ అధికారి(డీఐఈవో) జానపాటి కృష్ణయ్య తెలిపారు. 2 వేల మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లెక్చరర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను చేర్పించే పనిలో ఉన్నారన్నారు. ఇటీవల ప్రిన్సిపాల్స్ సమావేశం నిర్వహించి అడ్మిషన్ల పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఎక్కువగా అడ్మిషన్లు 400 వరకు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అయినట్లు తెలిపారు. 130 మంది విద్యార్థులు హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 116 మంది విద్యార్థులు కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరినట్లు తెలిపారు. కేవలం 80 మంది మాత్రమే తుంగతుర్తి జూనియర్ కళాశాలలో, 81 మంది నడిగూడెం జూనియర్ కళాశాలలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపిసి, బైపిసి, హెచ్ఇసి, సిఇసి జనరల్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులు క్రాప్ ప్రొడక్షన్, ఈటి, ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఓఎ, ఏఊటి, ఫిజియోథెరపీ కోర్సులను నిర్వహిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలగనున్నందున వాటిల్లో చేరమని లెక్చరర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. గతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు కొనసాగనున్నాయి. ఈ నెల 7వ తేదీన పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరుతున్నారు. దీ ంతో అడ్మిషన్ల గడువును మరింత పెంచే అవకాశం లేకపోలేదు. అధికారులు సూచించిన లక్ష్యం అమలు చేసేందుకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేస్తున్నప్పటికీ ఎంత మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఇదిలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇంజనీరింగ్‌లో విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు. కొందరు విద్యార్థులు శిక్షణ ద్వారా ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి ఇంజనీరింగ్‌లో సీట్లు కూడా సాధించారు. ఈ క్రమంలో కొంత మేరకు విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంగ్లీష్ సబ్జెక్టులో కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఇంటర్ విద్యలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఏటా కొత్త విధానాలను అమలు చేస్తూ ఇంటర్ విద్య అభివృద్ధికి కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలు మనుగడ సాగించాలంటే విద్యార్థుల సంఖ్య పెంపు ఎంతైనా అవసరం. కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ క్రమబద్ధీకరించిన నేపథ్యంలో పోస్టులు నిలబడాలంటే కోర్సుల్లో విద్యార్థులు చేరాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో లెక్చరర్లు అడ్మిషన్ల పెంపుకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## ఇక ఆన్‌లైన్‌లో చికిత్స వివరాలు

మొదటి పేజీ తరువాయి

పరిమితమైన ఈవిధానాన్ని ఇపుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తున్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి ఓపి చీటీలు ఇచ్చేటప్పుడు ఆధార్ నమోదు ప్రక్రియ కొంతకాలంగా నిర్వహిస్తున్నప్పటికీ తాజాగా బయోమెట్రిక్ విధానంతో వారి వివరాలను నమోదు చేయడాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడతారు. 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లో రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో రోజూ నమోదయ్యే వాటితో పాటు ఆనెలలో అప్పటివరకు నమోదైన ఓపి, ఐపి, అత్యవసర, ల్యాబ్ టెస్టుల వివరాలు తెలుసుకోవచ్చు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఐపి, ఓపి వివరాలను మాత్రమే నమోదు చేస్తుండగా త్వరలోనే ల్యాబ్ వివరాలను సైతం బయోమెట్రిక్ విధానంతో నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### వైద్యులకూ యాప్...

చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి వివరాలను బయోమెట్రిక్ విధానంతో అనుసంధానం చేస్తుండగా వారికి చికిత్స చేసిన వైద్యులు సైతం తమ చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యుల మొబైల్‌లో 'ఇ-శుశ్రుత్'యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి ఎవరికివారుగా యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఇస్తారు. దీని ప్రకారంగా వారు చికిత్స చేసిన రిపోర్టును ఫోటో తీసి యాప్‌లో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ విధానంలో ఔట్ పేషెంటు, ఇన్ పేషెంట్ తదితర వివరాలను సైతం 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లోనే నమోదు చేస్తుండటంతో వైద్యుల చికిత్స వివరాలు తెలిపే షీట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయగానే సంబంధిత రోగి వివరాలతో లింక్ అవుతుంది.

## రోడ్డు వెడల్పు పనులకు సహకరించండి

మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి

**మోత్కూరు ప్రభాతవార్త:** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇప్పటి వరకు నిర్మాణాలను తొలగించుకొని వారికి త్వరగా తొలగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలో రోడ్డు తొలగించుకొని గృహ యజమానులకు కలిసి త్వరగా మీ యొక్క నిర్మాణాలను తొలగింపుకుని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నరసింహ, మజీద్, మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, సంతు, మోహన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,15జూలై,(ప్రభాతవార్త):

తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మన ఊరు మన ప్రభుత్వం పథకాల కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అచ్చమ్మ కుంట తండా, గన్యానాయక్‌తండా, సూర్యతండా గ్రామ పంచాయితీలలో ఒక్కో గ్రామ పంచాయితీకి రూ.20లక్షల చొప్పున రూ.60లక్షల అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. ముందుగా తండాల ప్రజలు ఆయనకు వివిధ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. గిరి జనులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసి నడిచారు. అనంతరం గ్రామ పంచాయితీలవద్ద జరిగిన సభలో రవీంద్రకుమార్ మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి వాటి అభివృద్ధికోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించడంతో అభివృద్ధి పరుగులు పెడు తుందని అన్నారు. ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కలిగిస్తున్నట్లు తెలిపారు. గతంలో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో నిత్యం సతమతమయ్యేవారని స్వరాష్ట్రంలో 500ల జనాభాగల తండాలను గ్రామ పంచాయితీలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, స్థానిక సర్పంచులు నేనావత్ గోపాల్‌నాయక్, నేనావత్ బుజ్జి కుమార్‌నాయక్, బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బొద్దుపల్లి కృష్ణ, పంచాయితీరాజ్ ఏఈ శంకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భారి సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి...

## ఒకరికి గాయాలు

నార్కట్‌పల్లి, జులై 15 ప్రభాతవార్త



స్నేహితునితో సరదాగా మయటకు వచ్చి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన సంఘటన శనివారం నార్కట్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. పోలుసులు తెలిపిన వివరాల ప్రకారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో బి.టెక్ చదువుతున్న హైద్రాబాదుకు చెందిన కొసికంటి మధు కిరణ్, కరంనగర్‌కు చెందిన గుంటి మనోజ్‌లు తమ స్నేహితుని బైక్‌పై నార్కట్‌పల్లి శివారులోని బైపాస్ నుండి యునివర్సిటీకి వెళుతుండగా వెనుకనుండి వచ్చిన డిడి03కె9740 నెంబర్‌గల కంటెయినర్ వారి బైక్‌ను ఢీకొట్టి మధుకిరణ్ పై నుండి వెళ్ళగా అతని కడుపు పగిలి అవయవాలు బయటికి వచ్చి అక్కడిక్కడే మృతి చెందారు. మనోజ్ రెండు కాళ్ళకు తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి తదుపరి చర్య తీసుకుంటున్నట్లుగా తెలిపారు.

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - ఎస్ఆర్


నార్కట్‌పల్లి, జులై 15 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా వారికి నార్కట్‌పల్లి సిపిఎం పార్టీ నాయకులు సమ్మె శిబిరంలో వారికి సంఘాభావం తెలిపారు. జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి ఇచ్చే రూ.8500 వాలీ చాలక నానా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం పిల్లలకు నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించలేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా కార్మికులు విధుల్లో చేరక పోవడంవల్ల గ్రామాల లోని వీధులన్నీ కంపుకొడుతున్నాయని అన్నారు. ఎన్నికలకు ముందే టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కనీస జతం, జీఓలు 51 రద్దు, 60 ప్రకారం పీఆర్సీ ఇవ్వాలని, కార్మికులను పర్మినెంటు చేయడంతో పాటు అర్హులకు కార్యదర్శులుగా నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాంపల్లి, జూలై 15 ప్రభాతవార్త



మండలంలో 11 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా మంజూరైన చెక్కులను శనివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరంలాంటిదన్నారు. షర్పాపురంకు చెందిన రాసిక భద్రయ్యకు రూ. 10 వేలు, గట్ల మల్లేపల్లికి చెందిన నారోజు ఉదయ్ కళ్యాణ్‌కు రూ. 18 వేలు, కేతేపల్లికి చెందిన పల్లె శ్రీనుకు రూ. 12 వేలు, మేళ్లవాయికి చెందిన గుండెబోయిన వెంకటయ్యకు రూ. 20 వేలు, పగిళ్ల కవితకు రూ. 22 వేలు, బొద్దుపల్లి పద్మకు రూ. 11,500, పన్నూరుకు చెందిన చింతకాయల సత్యనారాయణకు రూ. 9500, పగిళ్ల యాదయ్యకు రూ. 30,500, కండె పద్మకు రూ. 60 వేలు, రేవల్లికి చెందిన మేకల కళమ్మకు రూ. 24 వేలు, తుమ్మలపల్లికి చెందిన శేపలేటి రమణకు రూ. 18 వేలు చెక్కులను ఆయన అందజేశారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

జాజిరెడ్డిగూడెం 15 ప్రభాతవార్త

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అబ్దుల్లాపూర్‌మెట్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఎల్లంల మన్మోహన్ కూతురు మనస్విని, తమ్ముడు శ్రీకాంత్‌ల జ్ఞాపకార్థం రూ.25 వేల క్రీడా సామాగ్రి, మధ్యాహ్న భోజన ప్లేట్లను జాజిరెడ్డి గూడెం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎల్లంల కొమిరెల్లి అందజేశారు. ఈ కార్యక్రమానికి అర్వపల్లి ఎస్ఐ అంజిరెడ్డి, మండల విద్యాధికారి బాలునాయక్ పాల్గొని క్రీడా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖ రాలను అధిరోహించాలన్నారు. రిటైర్డ్ పిఈటి ఎల్లంల కొమిరెల్లి మాట్లా డుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువులో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు



మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఎల్లంల కోమలత, ప్రధానోపాధ్యాయులు తబిత, సుధాకర్, విద్యా కమిటీ చైర్మెన్ నాగరాజు, ఉపాధ్యాయులు సైదులు, జోషిత శ్రీ యాదవ్, అశ్విత్ యాదవ్, మంజుల, వెంకటరెడ్డి, సోమ య్య, సుగుణ, ఇందిర, మధుసుదన్, వెంకటేశ్వర్లు, యాదగిరి, లింగ మల్లు, వెంకట్, ప్రవీణ్, వెంకన్న, సుదర్శన్, లింగరాజు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే జ్ఞానాన్ని పెంచుకోవచ్చు

చిట్యాల రూరల్, జూలై 15 ప్రభాతవార్త



పుస్తక పఠనంతోనే జ్ఞానాన్ని పెంచుకోవడానికి విద్యార్థులు పాఠశాలలోని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చెన్నూరి నర్సింగరావు అధ్యక్షతన పేరెంట్స్, టీచర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అదే విధంగా పాఠశాల లో జరుగుతున్న పాఠశాలలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్స వాలు ముగిశాయి. పాఠశాలలో జరిగిన కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ సేందుకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఆయా అంశాల్లో ఉత_మ ప్రతిభ కనబర్చిన సుమారు 100 మంది విద్యార్థులకు హైద్రాబాద్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి నల్ల చంద్రయ్య సమకూర్చిన బహుమతు లను వారు విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పోటీల్లో పాల్గొన్న ప్పుడే బయటకు వస్తుందన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలన్నారు. హెచ్ఎం మాట్లాడుతూ ఇలాంటి పోటీలతో విద్యార్థుల్లోని సృజనాత్మకత, చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావ్, శ్రీనివాస్, కె. శ్రీనివాస్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుపై కేంద్రం కుట్ర

మర్రిగూడ, జూలై 15 ప్రభాతవార్త

దక్షిణ తెలంగాణకు తాగు, సాగు నీరందించే రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు పర్యావరణ, అటవీ అనుమతి ఇవ్వకపోవడం కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగానే ఈ ప్రాజెక్టుకు అనేక రకాల అడ్డంకులను కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తు_ందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమ ర్శించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కృష్ణా నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనేక రకాలుగా ఆటంకాలు సృష్టిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రాజెక్టును అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ విభజన చట్టంలో రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని ప్రాజెక్టు చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుడిజ సురేష్, సిపిఐ నాయకులు రఘుమయ్య, ఎరుకలి యాదయ్య, కొత్త వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


# రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుపై కేంద్రం కుట్ర

మర్రిగూడ, జూలై 15 ప్రభాతవార్త

దక్షిణ తెలంగాణకు తాగు, సాగు నీరందించే రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు పర్యావరణ, అటవీ అనుమతి ఇవ్వకపోవడం కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగానే ఈ ప్రాజెక్టుకు అనేక రకాల అడ్డంకులను కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తు_ందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కృష్ణా నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనేక రకాలుగా ఆటంకాలు సృష్టిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రాజెక్టును అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ విభజన చట్టంలో రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని ప్రాజెక్టు చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుడిజ సురేష్, సిపిఐ నాయకులు రఘుమయ్య, ఎరుకలి యాదయ్య, కొత్త వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన పందిరి నాగిరెడ్డి

అనంతగిరి, జూలై 15 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె పదవ రోజుకు చేరింది. శనివారం కార్మికులకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కార్మికులు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొని వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 19500 చెల్లించాలని, జీవో 51 రద్దు చేసి జీవో 60 అమలు చేయాలన్నారు. ప్రమాద భృమా రూ. 10 లక్షలు కల్పించాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, సీపీఎం నాయకులు రాధాకృష్ణ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి

అనంతగిరి, జూలై 15 (ప్రభాతవార్త)



డెంగ్యూ నివారణ మాసోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తమ ఇంటి చుట్టు పక్కల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు రత్నమేరీ, కళావతి, విజయ కుమార్, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధాకిరణ్, విజయ, మంజుల, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు

నడిగూడెం, జూలై 15 (ప్రభాతవార్త)

2023-24 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభ మైనట్లు, అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని కోఆర్డి నేటర్ మైనం శోభన్‌బాబు తెలిపారు. ఆగస్టు 10లోపు సర్టిఫికెట్‌లను పాఠ శాలలో అందజేసి అడ్మిషన్ పొందవచ్చన్నారు. వివరాలకు అభ్యర్థులు పాఠ శాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

నడిగూడెం, జూలై 15 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. మండల సమన్వయకర్త పాలడుగు ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని, అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. చేతి, కులవృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ ఎస్‌కె సలీమా, టిఆర్ఎస్ నాయకులు కాసాని పుల్లయ్య, భోనగిరి ఉపేందర్, చిల్లంచర్ల సత్యనారాయణ, దున్నా సుధాకర్, దాసరి శ్రీనివాస్, షేక్ జలీల్, లింగయ్య, అర్జున్, ధనయ్య, మురళీకృష్ణ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల

మునగాల, జూలై 15 (ప్రభాతవార్త)

ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్వహిస్తున్న తీరు మండల పరిధిలోని మాధవరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామా నికి చెందిన వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో గ్రామ స్తులు సమిష్టి నిర్ణయంగా పాఠశాల నిర్వహణ మెరుగుపడితే విద్యా భోదనతో పాటు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టారు. అందులో భాగంగా విద్యార్థులకు విహారయాత్ర విజ్ఞానం పెంపొం దించేందుకు శనివారం విహార యాత్రకు విద్యార్థులను తరలించి ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మునగాల, జూలై 15 (ప్రభాతవార్త)



సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహులగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండి ఇంట్లోని కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారిని చైతన్యపరచాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఓటిపిలు, లింకులను ఓపెన్ చేయవద్దని, ఏటిఎం కార్డు పిన్, ఓటిపి నెంబర్లను ఇతరులకు చెప్పవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున గాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో ఖాళీ కుర్చీల దర్శనం

మునగాల, జూలై 15 (ప్రభాతవార్త)




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశానికి హాజరు కాలేదు. సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కాకపోవడంపై ఎంపిపి యలకా బిందు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం పెట్టిన ప్రతిసారి అధికారులపై చర్యలు తీసుకుంటాం. ప్రజా సమస్యలపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపిపి అధికారులకు సూచించారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం, జూలై 15 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి మాట్లా డుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుకు తోడ్పడాలన్నారు. పాఠశాలలో మన ఊరు - మన బడి పనులు కొనసాగుతున్నందున సౌకర్యాలు కలుగుతాయన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చేరి భవిష్యత్‌ను బాగు చేసుకోవాలన్నారు. తెలుగు ఉపా ధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉండడంతో విద్యార్థులు నష్టపోతున్నందున ఉపాధ్యాయుని నియామకానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మల్లేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఐసి ఆధ్వర్యంలో హరితహారం

కోదాడ టౌన్, జూలై 15 (ప్రభాతవార్త)



భారతీయ జీవిత భీమా సంస్థ(ఎల్ఐసి) వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ భానుకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 200లకు పైగా మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పర్యావరణానికి మేలు చేస్తాయని, ప్రజలు స్వచ్ఛమైన ప్రాణవాయువును తీసుకుని ఆహ్లాదకరంగా జీవించ వచ్చని తెలిపారు. మొక్కలు లేనిదే సమస్త జీవుల మనుగడ అసాధ్య మన్నారు. ప్రజలందరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామారావు, లియాఫీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కార్యదర్శి రవి, మల్లేష్, సోందుమియా, నాగిరెడ్డి, ఎల్. అర్జున్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో కోదాడ మున్సిపాలిటీ ముందంజ

కోదాడ రూరల్, జూలై 15 (ప్రభాతవార్త)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్‌లో 2023లో భాగంగా ఆర్‌పిల సమక్షంలో శనివారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పట్టణ పరిధిలో ఇప్పటికే 18 వేల మందితో సర్వే నిర్వహించి 18 వేల మందితో సర్వే నిర్వహించి మొదటి స్థానంలో ఉన్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, పార వీరయ్య, సీవో వెంకన్న, భవాని, ఆర్‌పిలు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బోద వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ రూరల్, జూలై 15 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైలేరియా వ్యాధిగ్రస్తులకు బక్కెట్, మగ్గుతో కూడిన ఏడు వస్తువులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పైలేరియా వ్యాధిగ్రస్తులకు కాళ్లను శుభ్రపర్చుకునే విధానాన్ని వివరించారు. ఒక్కసారి వస్తే జీవితంలో తగ్గే అవకాశం లేదని ప్రతి ఒక్కరు డీఈసీ మాత్రలు వాడాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ దోమకాటు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ క్యులెక్స్ దోమ వల్లే వచ్చే బోదకాలు రాకుండా ఉండాలంటే సెప్టిక్ ట్యాంకు పైపులకు జాలీలు అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, జిల్లా మలేరియా అసిస్టెంట్ షాబుద్దీన్, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, రూప, ప్రమీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి

**...జిపి జెఏసి**

*త్రిపురారం,15జూలై,ప్రభాతవార్త:*



తమ న్యాయమైన సమస్యల సాధనకొరకు గత 10రోజులుగా చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెతో ప్రభుత్వంలోఎలాంటి స్పందనలేదని, తమ సమస్యల పరిష్కారానికై సహకరించాలని ఎంపిడివో అలివేలు మంగమ్మను పంచాయితీ కార్మికులు కోరారు.ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శనివారం అందజేశారు.అదేవిదంగా సమాంతర భారత్ యూత్ కార్యకర్తలు పడిశల శేఖర్,మామిడి శ్రీనివాస్, సందీప్ గౌడ్,ఆనంద్ తదితరులు సమ్మెకు సంఘీభావం ప్రకటించి పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవా ధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న ,అధ్యక్షులు దేవోజు సురేష్, ముత్తమ్మ, పెంటయ్య, సాలమ్మ, శీను, మేకల సైదులు, ఆదినారాయణ, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా మండలంలోని కంపసాగర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కొండా బాస్కర్ పంచాయితి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ, భోజన ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*జాజిరెడ్డిగూడెం 15 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కన్వీనర్ వజ్జె సైదయ్య, గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ, శ్రీశైలం, నాగులు నాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్‌కుమార్, వెంకన్న, భాషిమియా, మహాంకాళి, యుగందర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

*జాజిరెడ్డిగూడెం 15 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగ కార్మికుల బతుకులను భారంగా మార్చుతున్న మోడీ ప్రభుత్వం

**- బడా కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వం**

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్**

*నల్లగొండటౌన్ జూలై 14 ప్రభాతవార్త*




బడుగు జీవుల, అసంఘటితరంగ కార్మికుల బతుకులను భారంగా మార్చుతున్న కేంద్ర ఆర్ఎస్ఎస్, బిజెపి మోడీ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. శనివారం నల ్లగొండ పట్టణంలోని శ్రామిక భవన్ (సిపిఐ ఎల్,న్యూడెమోక్రసీ కార్యాలయం)లో ఐఎఫ్‌టియు నల్లగొండ జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో 35కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికుల జీవనోపాధి రోజురోజుకు దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నడు లేనివిధంగా పెట్రోల్, గ్యాస్, సిలిండర్ ధరలను పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల కూలీరేట్లు, వేతనాలు పెంచడంలో అశ్రద్ధగా, మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్మికుల శ్రమ మూలంగా అనేక కర్మాగారాలలో ఉత్పత్తి అవుతున్న సంపదను, కార్మికుల శ్రమను వివిధ రంగాలకు చెందిన యాజమాన్యాలు యధేచ్ఛగా దోచుకోవడానికి మోడీ ప్రభుత ్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లుగా ముందుకు తెచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత ్వం 75 షెడ్యూల్డ్, జివోలకు గెజిట్‌లు లేకుండా కాలయాపన చేస్తుందని, 75 షెడ్యూల్డ్ పరిశ్రమలలో 1 కోటి 20లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారని, జివోలకు గెజిట్ ఇవ్వ కపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర మోడీ ప్రభుత ్వం అనుసరిస్తున ్న కార్మిక, ప్రజా వ్యతిరేకవిధానాలకు ప్రతిఘటనగా జూలై, ఆగష్ట్ నెలల్లో పెద్ద ఎత్తున అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహిస్తుందని, జూలై 20న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిసు ్తన్నామని, క్విట్ ఇండియాకు పిలుపునిచ్చిన ఆగష్ట్ 9న హైద్రాబాద్ సిటిలో, అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ముందు మహాధరా ్నలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొమి ్మడి నగేష్, జిల్లా నాయకులు కత్తుల చంద్రశేఖర్, దాసరి నర్సింహ, రావుల వీరేశ్, జానీ, అశోక్,పాషా, స్వామి, ముత్తు, ఎండి.జానీ,రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరిక : ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. జూలై 15:*



ముఖ్యమంత్రి కేసీఅర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాడుగులపల్లి మండలం కన్నెకల్, గోపాలపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథఖాలు, అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో కన్నెకల్ ఉపసర్పంచ్ గంటకంప వెంకన్న, అల్లంపల్లి నాగయ్య, ఇరుగంటి రమేష్, చెరుకుపల్లి శివశంకర్, సింగం లక్ష్మయ్య, కొండేటి గోపి తదితరులు చేరగా కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఏల్ల పిచ్చిరెడ్డి, పగిళ్ల సైదులు, సర్పంచ్ కాటేపల్లి వెంకన్న,అ వుల వెంకన్న, కొండల్, నాకులు గంగరాజు, సంద్రాల నాగరాజు, కన్నెబోయిన నాగరాజు, మాదుగుల జాన్‌కుమార్, గంటకపు డాకయ్య, ఎలిదండ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ నీళ్లను సరఫరా చేయాలి

## మండల పరిషత్ సమావేశంలో అధికారలు తీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం

*గరిడేపల్లి, జూలై 15 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో భగీరధ మంచినీటిని సరఫరా చేయాలని మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తాగునీటి సరఫరాపై సర్పంచులు, ఎంపిటిసిలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పదవీకాలం పూర్తియ్యే కాలం నాటికైనా భగీరధ నీళ్లు వస్తాయనే నమ్మకం లేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పలితం లేదన్నారు. ఇటీవల వర్షాబావ పరిస్థితులలో భూగర్భజలాలు పడిపోతున్నాయని దీంతో గ్రామాల్లో బోరుబావులు ఎండి పోతున్నాయని తెలిపారు. వేసవికాలం దాటి వచ్చినా వర్షాకాలంలో వర్షాలు పడక తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామాల్లో గతంలో ఉన్న బోరుబావుల నుంచి పైప్‌లైన్లకు ఉన్న కనెక్షన్‌లు తొల గించి భగీరధ కనెక్షన్లు ఇచ్చారు కాని భగీరధ నీళ్లు మాత్రం రావటంలేదని, దీంతో గ్రామాల్లో రెండు విధాల నష్టం జరిగిందని జనానికి సమాధానం చెప్పలేక పో తున్నామని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ నీళ్లను గ్రామాలకు సరఫరా చేయాలని వారు డిమాండ్ చే శారు. దీనిపై ఎంపిడివో వనజ స్పందిస్తు గ్రామాల్లో తాగునీటి సమస్య తెలిసిన వెంటనే సంబంధిత గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి వెళ్లి సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనం తరం మండలంలోని పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి వివ రాలను అధికారులు సమావేశంలో వివరించారు. ఎంపి పి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్‌పిటిసి పోరెడ్డి శైలజ రవీందర్‌రెడ్డి, తహసిల్దార్ కార్తీక్, ఎంపిడివో వనజ, వైస్ ఎంపిపి గుత్తికొం డ ప్రమీలవెంకటరమణారెడ్డి, పలువురు అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

*కొండమల్లేపల్లి, జులై 15 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండలంలోని దొన్యాల గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం పట్టణానికి చెందిన బండారు ప్రభాకర్–కళ, బండారు రాము– జయరాం దంపతులు పదివేల రూపాయలు విలువచేసే నోట్ పుస్తకాలు, స్టేషనరీ, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్బంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక విద్యనే కీలకమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు దొడ్డి సుధాకర్, సింధూ, అక్షయ తదితరులు పాల్గొన్నారు.




# మండలాభివృద్ధికి కృషి చేయాలిః ఎంపీపీ సుమతిపురుషోత్తం

**హాలియా, ప్రభాతవార్త. జూలై 15:**

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండలాభివంఋద్దికి సాధ్యమవుతుందని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. శనివారం అనుముల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమావేశానికి హాజరూ కవడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ప్రజాప్రతినిధులు ముందుగానే ఏజెండాను సమర్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ రావుల రాంబాబు మాట్లాడుతూ మండలంలో గొర్రెల పంపినీ లబ్ధిదారులకు సీరియల్ ప్రకారం గొర్రెలను పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు ప్రత్యేక దీష్టి సారించాలని, గ్రామాల్లో అంటువ్యాధులు తల్లెకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. మూడు నెలలకొకసారి జరిగే సమావేశానికి సమస్యలను సమావేశంలో ప్రస్తావించి వాటిని పరిష్కరించుకొని గ్రామాల అభివృద్ధికి




దోహదపడాల్సి న ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా గైర్హాజరు కావడం గమనార్హం. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్య నారాయణరెడ్డి, సూపరిడెంట సమ్మద్, ఎమ్ఈవో బాలునాయక్, విద్యుత్ ఏఈ బాలు, పంచాయతీరాజ్ ఏఈ సాయి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నరేష్, సీడీపీవో పద్మావతి, ఏపీవో శ్యామలా, ఏపీఎం కళావతి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**కట్టంగూర్, జూలై 15 ప్రభాతవార్త**



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామాలు చేసి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువాను కప్పి ఆహ్వానించి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిని చూసి పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, కట్టంగూర్ పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, స్థానిక సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గాదగోని రామలింగయ్య, ఉపసర్పంచి నాగోజు వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శి కర్నాటి సుష్మ, మాజీ సర్పంచి కమ్మంపాటి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి తోటకూరి యాదయ్య,తండు గిరి బాబు, కుంచం వెంకటయ్య, ముస్కు మారయ్య, తండు వెంకన్న, పోలోజు జలేంద్రాచారి, గడ్డం యాదగిరి,చింతల వెంకన్న,వరికుప్పల పాపయ్య, కత్తుల యాదయ్య పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో యాట సుధాకర్‌రెడ్డి, పూదూటి ఆనంద్, రాయిల ఆనంద్, ముస్కు వెంకన్నలతోపాటు పలువురు చేరారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే

**కట్టంగూర్, జూలై 15 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెకు ్కలను అంద జేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పేదల ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే లక్ష్యంతోనే సిఎం కెసిఆర్ సిఎం సహాయనిధి ద్వారా నిరు పేదలను ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా దాదాపు 15మందికి రూ.9లక్షల విలువైన చెక్కులను అంద జేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, కట్టంగూర్ పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిడిఓ పోరెండ్ల సునీత,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**చిట్యాల, జూలై 15 ప్రభాతవార్త**



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలంతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్; అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. శనివారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా చేసి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేదలు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్థలాలు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పామనుగుళ్ల అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు వంది నరేష్, లోడె విష్ణుమూర్తి, కిరణ్, యాదయ్య, సత్తయ్య, రాములు, లక్ష్మి, సువర్ణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల డివైఎఫ్ఐ మద్దతు

**చిట్యాల, జూలై 15 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత పది రోజులుగా చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. అవా ర్డులు తీసుకువచ్చిన కార్మికులను రోడ్డు పాలు చేయడం, బెదిరించే ధోరణి ని మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు నారాయణ, శ్రీనివాస్, జిట్టా రమేష్, వడ్డేగాని మహేష్, వంది నరేష్, అవిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 17న పెండెం జగదీశ్వర్ స్మారక జాతీయ బాల సాహిత్య పురస్కార సభ

**నల్లగొండటౌన్ జూలై 15 ప్రభాతవార్త**

ఈనెల 17న ప్రముఖ బాల సాహితీవేత్త పెండెం జగదీశ్వర్ స్మారక జాతీయ పురస్కార ప్రదాన సభ నల్లగొండలోని నాగార్జున కళాశాలలో నిర్వహించనున్నట్లు సాహితీ మిత్ర మండలి, సృజన సాహితి అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ల ఆనంద్ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త దార్ల బుజ్జిబాబుకు ఈ పురస్కారం అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అతిథులుగా నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణభారత కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాక మోహన్, పుప్పాల కృష్ణమూర్తి, మేరెడ్డి యాదగిరిరెడ్డి, కూరెళ్ల శ్రీనివాస్, మాదగాని శంకరయ్య, పెండోట సోము తదితరులు పాల్గొంటారని తెలిపారు. సాహిత్య అభిమానులు, బాలసాహితీ వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# భార్య రాలేదని మనస్థాపంతో వ్యక్తి మృతి

**నల్లగొండటౌన్ జూలై 15 ప్రభాతవార్త**



నాలుగు నెలల నుండి భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపంతో ఇంటిలో ఎవరులేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. టూటౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని సాయి శ్రీకాలనీకి చెందిన మీర్జానజీర్‌బేగ్ (48) ప్రైవేట్ వృత్తి చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఇతనికి భార్య నౌసిన్, కొడుకు, కూతురు ఉన్నారు. సుమారు 4నెలల క్రితం తన భార్య మృతునితో గొడవ పడి తన ఇద్దరు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. తన భార్యను ఎంత బ్రతిమిలాడినా సంసారానికి రానందున మృతుడు తన భార్యకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా మెసెజ్‌లు పెట్టినారిప్పై ఇవ్వనందున తన భార్య తిరిగి ఇంటికి రాదని మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెంది శుక్రవారం అర్ధరాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు జాగీర్‌బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఒత బ్రతిమిలాడినా సంసారానికి రానందున మృతుడు తన భార్యకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా మెసెజ్‌లు పెట్టినారిప్పై ఇవ్వనందున తన భార్య తిరిగి ఇంటికి రాదని మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెంది శుక్రవారం అర్ధరాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు జాగీర్‌బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మొక్కలు నాటి హరిత నల్లగొండగా మార్చాలి

## - మున్సిపల్ కమీషనర్ కెవి.రమణాచారి

**నల్లగొండటౌన్ జూలై 15 ప్రభాతవార్త**

ప్రతి ఒక ్కరు హరితహారానికి ప్రాదాన్య తనిస్తూ మొక్కలు నాటి నల్లగొండ పట్టణాన్ని హరిత నల్లగొండగా మార్చాలని మున్సిపల్ కమీషనర్ కెవి.రమణాచారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డువాక్‌లో భాగంగా మున్సిపల్ కమీషనర్ కెవి.రమణాచారి కౌన్సిలర్ ఖయామ్ బేగ్‌తో కలిసి పట్టణంలోని 31వ వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్డుకు మరమ్మతులు చేయించాలని, కొత్త డ్రైన్ నిర్మించాలని కమీషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. పెద్ద బండలోని రోడ్డు కల్వర్టు పనులను, కలెక్టరేట్ ఎదురుగా నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమీషనర్ రమణాచారి మాట్లాడుతూ చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్, ఏసిపి నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, ప్రదీప్, శ్రీనివాస్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.




# నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ధర్నా

నూతనకల్ 15 ప్రభాతవార్త



రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు సూర్యాపేట దంతాల పల్లి ప్రధాన రహదారిపై శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్‌ను సరఫరా చేయడం లేదని రైతులంతా పొలాలు నాటు వేసుకునే సీజన్ ఇది అనే విషయాన్ని విద్యుత్ శాఖ వారు మరిచిపోవడం శోచ నీయ మని ఈ పొరపాటు విద్యుత్ శాఖ వారిదా లేక ప్రభుత్వానిదా అని వారు ప్రశ్నించారు. విషయాన్ని తెలుసుకోవడానికి సబ్ స్టేషన్‌కు వెళ్తే అక్కడ ఒక ఆపరేటర్ తప్ప ఏ అధికారి లేరని ఉన్న ఆపరేటర్‌ను విద్యుత్ సరఫరా విషయం అడగగా పై నుంచి విద్యుత్ సరఫరా కావడం లేదని సమాధానం ఇచ్చారని వారన్నారు. అధికారులు వచ్చి సరైన సమాధానమిచ్చి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రైతులు, నాయకులు రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుపై ట్రాఫిక్‌జామ్ అవడంతో పోలీసులు అక్కడికి చేరుకోని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల వేణు, ఇమ్మారెడ్డి రాజబహదూర్‌రెడ్డి, బండపల్లి శ్రీనివాస్, చంద్రయ్య, చందు, కిరణ్, మల్లారెడ్డి, జనార్ధన్, ఉపేందర్, రవి, మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోండి


తిరుమలగిరి 15 ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ఆరవ విడత రైతు భీమా పథకానికి కొత్తగా పట్టాదారను పాసు పుస్తకం పొందిన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం తొండ రైతు వేదికలో రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చి ఇంతకు ముందు ధరఖాస్తు చేసుకోని రైతులు రైతు భీమా పథకానికి ఈ నెల 30 వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరణిలో డిజిటల్ సంతకమై 18 జూన్ వరకు వచ్చిన రైతులు మాత్రమే ఈభీమా పథకానికి అర్హులని చెప్పారు. రైతు భీమా చేసుకోవడానికి 59 సంవత్సరాల లోపు ఉండాలని ఆయన సూచించారు. ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం తీసుకోని నేరుగా వ్యవసాయ విస్తరణ అధికారికి ధరఖాస్తు ఇవ్వాలని ఆయన సూచించారు. ఇంతకు ముందు రైతు భీమా చేసుక్ను రైతులు ఆధార్ కార్డులో ఏమైన మార్పులు ఉన్న నామిని మార్చాలన్న ఈ నెల 27 వరకు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి సూచించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఏఈఓ శ్రీను, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా మంచినీటి సౌకర్యం కల్పించిన కరుణాకర్

నాగారం 15 ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తాగునీటి సమస్యలు ఎదుర్కోంటున్నారు. శనివారం విషయం తెలుసుకున్న గ్రామస్తుడు ఎలుక కరుణాకర్ తన తండ్రి ఎలుక సత్తయ్య జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి పూర్తిగా మినరల్ వాటర్ అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మంచినీటి సమస్య తీర్చ దానికి ముందుకు వచ్చిన కరుణాకర్‌ను పాఠశాల చైర్మెన్, ప్రదానో పాధ్యాయలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ చిప్పల పల్లి మల్లేష్, వెంకటభిక్షం, వీరయ్య, పాఠశాల ప్రదానోపాధ్యాయులు మల్లయ్య, ఉపాధ్యాయులు వీరేష్, వెంకటమల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

నాగారం 15 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఏఐసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ వడ్డేపల్లి రవి పత్రిక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికవడం కోసం సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, దామోదర్ణ్ రెడ్డికి, చెవిటి వెంకన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికోసం పనిచేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

నూతనకల్ 15 ప్రభాతవార్త



అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులచే సమన్వయంతో పని చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, తహసీల్దార్ జమిరుద్దీన్, ఎంపిడిఓ ఇందిరా, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

బీబీనగర్, జూలై 15 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ మాతృమూర్తి బత్తుల బాలమ్మ మృతి చెందగా, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆమె మృతదేహంపై శనివారం పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. అదే విధంగా అనారోగ్యంతో బాదపడుతున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి కాడిగల్ల సత్తయ్యను పరమార్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎడుపుల ముత్యాలు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అతడి గృహాని్న సందర్శించి పరమార్శించారు. ఈ కార్యక్రమాల్లో మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, చీర ఐలయ్య, ఇస్తారి, గణేస్, చంద్రశేఖర్, పంజాల రమేష్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, దేశం శ్రీకాంత్ తదితరులున్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు పుట్ట సత్తయ్య మృతికి పలువురి నివాళులు

నకిరేకల్, జూలై 15 ప్రభాతవార్త :



సిపిఎం సీనియర్ నాయకుడు, చందుపట్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, సిపిఎం మండల కమిటి సభ్యుడు పుట్ట సత్తయ్య శనివారం మృతి చెందాడు. నకిరేకల్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుట్ట సత్తయ్య మృతదేహానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాళ ప్రమీళ, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, నాయకులు యానాల కృష్ణారెడ్డి, ఏర్పుల తాజేశ్వర్, ఆదిమల్ల సుదీర్, సాబాదు బిక్షంరెడ్డి, పైళ్ళ లింగయ్య, దోరెపల్లి ఎల్లయ్య, జిల్లా ఉపేందర్, మర్రి బక్కయ్య, కొప్పుల అంజయ్య, బచ్చుపల్లి లక్ష్మణరావు, దోరెపల్లి వెంకటయ్య, గంట అంజయ్య తదితరులు ఉన్నారు.

**పుట్ట సత్తయ్యకు పలువురి నివాళులు:**

నకిరేకల్‌లో సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకుడు పుట్ట సత్తయ్య మృతదేహాన్ని కాంగ్రెస నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూసుఫ్, చాణిక్య, సతీష్, సందిప్, నాగరాజు ఉన్నారు. పుట్ట సత్తయ్య మృతదేహాన్ని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య సందర్శించి నివాళులర్పించారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఘనస్వాగతం పలికిన దైద రవీందర్

నకిరేకల్, జూలై 15 ప్రభాతవార్త :



నకిరేకల్ మండలంలోని చందంపల్లి స్టేజి వద్ద భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి శనివారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, బోళ్ళ వెంకట్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాద లింగస్వామి, చెరుకు యాదగిరి, యూసుఫ్, చాణిక్య, సతీష్, అంజన్, సందీప్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## చెత్త సేకరిస్తున్న 7వ వార్డు మెంబర్

కొండమల్లేపల్లి, జులై 15 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె కారణంగా కొండమల్లేపల్లి పంచాయితీలో వార్డులలో చెత్తా, చెదారం పేరుకు పోయింది. దీంతో దుర్గంధం, దుర్వాసన వస్తుందని వార్డులో ఉండే ప్రజలు ఫిర్యాదు చేయడంతో శనివారం చేసేదేమి లేక ఏడవ వార్డు మెంబర్ గుమ్మడవెల్లి జనార్ధన్ తానే స్వయంగా చెత్త సేకరించే బండి డ్రైవర్‌గా మారి ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించారు.

# ప్రభుత్వ పనితీరుకు మూడోసారి పట్టం కట్టాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, జూలై 15 ప్రభాతవార్త :** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసే మంచిపనులను చూసి ప్రజలు మూడోసారి బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కలిమెరలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తొలుత గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం బిసి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత తొమ్మిదేండ్లలో సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నేడు దేశంలోని ఏరాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా సాయం అసహాయుల జీవితాల్లో ఉషోదయమన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే చిరుమర్తి పేర్కొన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రూ.70ల పెన్షన్ ఇస్తే నేడు వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు 2016/-లను, వికలాంగులకు 3016/-లను అందిస్తున్న ప్రభుత్వం అని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ప్రతీ గడప గడపకు సంక్షేమన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చిరుమర్తి స్పష్టం చేశారు. ఈసందర్భంగా కలిమెరకు ఎమ్మెల్యే చిరుమర్తి వరాల జల్లు కురిపించారు. కలిమెరలోని మంచినీటి ట్యాంకు వద్ద మురుగుకాల్వల నిర్మాణానికి తక్షణమే ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత ఎయిని ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే కలిమెర నుంచి సత్యనారాయణపురంనకు రహదారి నిర్మాణానికి రూ.2కోట్లకు పైగా మంజురుకానున్నాయని, కలిమెర నుంచి పరడమీదుగా లింగోటం రహదారి నిర్మాణానికి నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, కట్టంగూర్ పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పాలడుగు బాబు, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, తవిడబోయిన భవాణీ, గాజుల బుచ్చమ్మ, బీరెల్లి ప్రసాద్, పెద్ది బాలనర్సింహగౌడ్, నకిరెకంటి నర్సింహ, మేకల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు గాదగోని రామలింగయ్య, ఉపసర్పంచి నాగోజు వెంకటాచారి, మాజీ సర్పంచి కమ్మంపాటి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి తోటకూరి యాదయ్య, తండు గిరిబాబు, కుంచం వెంకటయ్య, ముస్కు మారయ్య, తండు వెంకన్న, పోలోజు జలేంద్రాచారి, గడ్డం యాదగిరి, పులిగిల్ల వెంకన్న, చింతల వెంకన్న, వరికుప్పల పాపయ్య, కత్తుల యాదయ్య పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం - శానంపూడి





**గరిడేపల్లి, జూలై 15 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లిలోని గుండాలమిట్ట ప్రాంతంలో మండల పరిషత్ నిధులు 3లక్షలతో నిర్మిస్తున్న సిసిడ్రైయిన్ పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రా ష్ట్రం ఏర్పడక ముందు గ్రామాల పరిస్థితికి బిన్నంగా నేడు గ్రామాల అభివృద్ధికోసం ప్రత్యేక దృష్టితో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలోని గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించిన విషయం మరువరాదన్నారు. సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నడులేని విధంగా ప్రతి పల్లెపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరి స్తున్నామని తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**మన ఊరు మన బడి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మండల కేంద్రమైన గరిడేపల్లిలోని తుమ్మాయిగడ్డ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 10లక్షలతో నిర్మించే పాఠశాల ప్రహరీగోడ ప నులను శనివారం ఆయన ప్రారంభించారు. ఇక్కడి పాఠశాలకు ఎంతో కాలంగా ప్రహరీగోడ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లగా మన ఊరు మనబడి నిధులతో నిర్మించే అవకాశం కల్పించారని తెలిపారు. అందరికి నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్ర మాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. విద్యార్థులకు కనీస వసతులను కల్పించడమే లక్ష్యంగా మన ఊరు మనబడి లాంటి కార్యక్రమాల ను చేపట్టి అవసరమైన నిధులను విడుదల చేసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదట ఇటీవల చనిపోయిన పాఠశాల హెడ్మాస్టర్ బుడిగె వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అరి ్పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల, గ్రామ సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపిటిసి కడియం స్వప్నవెంకటరెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ పెండెం వీరయ్యగౌడ్, ఉపసర్పంచు సైదాబీరాజ్‌మహ్మద్, పాఠశాల ఛైర్మన్ గొడగు స్వాతి, మండల విద్యాధికారి చత్రునాయక్, ఏఇ ప్రదీప్, వార్డు సభ్యు లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను అతిక్రమిస్తే ఉపేక్షించేదిలేదు : షీటీం




**త్రిపురారం, 15జులై, ప్రభాతవార్త :** సమాజంలో బాధ్యతగల ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి ,వాటి పరిధిలో నడుచుకోవాలని ,చట్టాలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని షీటీమ్ ఏఎస్ఐ రమణారెడ్డి అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినిలకు మహిళా చట్టాలు, భద్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు భవిష్యత్ ప్రణాళికను దృష్టిలో పెట్టుకుని వ్యక్తిగత లోక్ష్యాలతో విద్యనభ్యసించి నిర్దేశిత ఉన్నత స్థానాలలో నిలవాలని ,అనవసర విషయాలలో జోక్యం చేసుకోకుండా చదువుపై శ్రద్ధవహించాలని అన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, మహిళలు, యువతులు, విద్యార్థినిల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. నిజాన్ని చెప్పండి, న్యాయాన్ని పొందండి అనే పోలీస్ సూక్తిని పాటించి మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావురి వెంకన్న నాయక్, ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, మక్లానాయక్, సైదయ్య, అంజమ్మ, దశరథనాయక్, నరసింహస్వామి, శ్రీనివాస్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు: జిల్లా సీనియర్ జడ్జి శ్రీవాణి



**ఆత్మకూర్‌ఎస్, జూలై 15, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే న్యాయ వ్యవస్థ పట్ల అవగాహన అవసరం అని, ప్రతి మనిషి తన జీవన విధానంలో సక్రమంగా నడుచుకున్నట్లయితే న్యాయవ్యవస్థ మెరుగుపడుతుందని, మనిషి తమ హక్కులతో పాటు విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పి. శ్రీవాణి అన్నారు. శనివారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో లీగల్ సర్వీస్ అథారిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్యయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మనిషి పుట్టక ముందు నుండి చనిపోయిన తర్వాత కూడా చట్టాల ప్రభావం ఉంటుందని వాటిని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. విద్యార్థులు, ప్రజలు చట్టాలు, న్యాయస్థానాలపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆత్మకూర్ వారు జిల్లా జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మరల స్వర్ణలత చంద్రారెడ్డి, తహసిల్దార్ పుష్ప, అసోసియేషన్ అద్యక్షులు గొండ్రియాల అశోక్, సెక్రటరీ పోలెబోయిన నర్సయ్యయాదవ్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిళ్లే, డిఎల్ఎస్‌సీ మెంబర్స్ జై. శవిధర్‌రెడ్డి, మారపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు



**నల్లగొండటౌన్ జూలై 15 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఐకాన్ మల్టీ స్పెషాలిటి ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ కన్నా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ మద్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యతో వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దీనివలన ప్రజలలో కొంత ఆందోళన నెలకొందని, ఒకప్పుడు గుండెపోటు సమస్య వస్తే హైద్రాబాద్ వరకు వెళ్లాల్సి రావడంతో సరైన సమయంలో సరైన చికిత్స అందక చాలామంది మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి వచ్చేదన్నారు. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని అంతదూరం ప్రయాణం చేసే భారం లేకుండా మన నల్లగొండ పట్టణంలోనే ఐకాన్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ నందు అధునాతమైన వసతులతో గుండె సమస్యలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నల్లగొండ పట్టణంలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌లో గడిచిన 24గంటలలో గుండెపోటు వచ్చిన నలుగురు పేషెంట్స్‌కి స్టంట్స్‌వేసి విజయవంతంగా ట్రీట్‌మెంట్ అందించడం జరిగిందని తెలిపారు. నల్లగొండ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన
## మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి



**ఆలేరు, జూలై 15, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కుండే సంపత్, డైరెక్టర్ పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్, గుండ్లగూడెం సర్పంచ్ ఏసీ రెడ్డి మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శేశలేటి వాగు ఫీడర్ ఛానెల్‌కు
## తక్షణమే మరమ్మత్తులు



**నాంపల్లి, జూలై 15 ప్రభాతవార్త**

శేషలేటి వాగు ఫీడర్ ఛానెల్ మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి నాంపల్లి, పెద్దాపురం చెరువులకు నీరందిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ అధికాఉలు, రైతులతో కలిసి నెవిళ్లగూడెం, బండ్లగూడెం గ్రామాల్లో ఫీడర్ ఛానెల్ దెబ్బతిన్న ప్రాంతాలను శనివారం ఆయన పరిశీలించారు.న రూ. 25 లక్షలతో తక్షణమే ఫీడర్ ఛానెల్ మరమ్మత్తు పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల కెనాల్ ఆక్రమణకు గురి కాగా రైతులతో మాట్లాడి సహకరించాలని కోరారు. ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇడికుడ – కొండమల్లేపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం పనులు రూ. 55 లక్షలతో జీవో వచ్చిందని, త్వరలో టెండర్లు పిలుస్తారని పేర్కొన్నారు. పంచాయితీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం పట్ల ప్రతిపక్షాలు తప్ప అందరూ సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో విద్యుత్ కష్టాలు లేవని, రైతులు ఏ ఒక్క రోజు కూడా రోడ్డెక్కలేదని గుర్తు చేశారు. తెలంగాణలో సాగు విస్తీర్ణం, దిగుబడి రెట్టింపు అయ్యాయని, రైతుబంధు, రైతు భీమా ఉచిత విద్యుత్ పథకాకలతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. పెద్దాపురంలో సీసీ రోడ్ల నిర్మానానికి, అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సిడిపి నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సింగిల్‌విండో డైరెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లహరి మృతి పట్ల నివాళులర్పించిన ఎమ్మెల్యే

**నిడమనూరు, జూలై 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి కోడలు లహరి అకాల మృతి పట్ల నాగార్జునసాగర్ ఎమ్మెలే ్య నోముల భగత్ సంతాపం తెలిపారు. పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపిటిసి పెద్దమాము యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిచ్చిరెడ్డి, బొల్లం సైదులు, సుధాకర్‌రెడ్డి, రావుల గోవింద్, రావుల లింగయ్య, వెంకన్న, సామ కోటయ్య, కొయ్యల శ్రీను, రెముడాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అందినకాడికి దోచేసిన కొంతమంది మిల్లర్లు

- నిలువు గుర్రైన అన్నదాతలు
- చేతులెత్తేస్తున్న అధికారులు
- తుకాల వ్యత్యాసంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్
- కేంద్రాల నిర్వాహకులకు అందిన షోకాజ్‌లు
- రూ.50కోట్ల ఆదాయాన్ని కోల్పోయిన కర్షకులు

**గుండాల ప్రభాతవార్త:** ఆరుగాలం చమటోడ్చి పండించిన వరి ధాన్యాన్ని మిల్లల్లో అడ్డగోలుగా అందినకాడికి దోచుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.50 కోట్లు విలువ చేసే ధాన్యం డబ్బులు రైతులు కోల్పోవాల్సి న దుస్థితి నెలకొన్నట్లు సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 228 పిఎసిఎస్, 83 ఐకెపి, 10 ఎఫ్ పీఓ కేంద్రాలుగా ప్రారంబించారు. వీటి ద్వారా జిల్లాలో సుమారుగా 43 వేల 924 మంది రైతుల నుంచి 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అందుకుగాను ప్రభుత్వం నుంచి సుమారుగా రూ.790కోట్లను రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇందులో ఏ గ్రేడ్ కింద రూ.1.30 లక్షల టన్నుల ధాన్యం, బి గ్రేడ్ కింద 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు తయారు చేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో 228 పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా తూకం వేసిన బస్తాల్లో సుమారుగా 1లక్షల80వేల క్వింటాల వరి ధాన్యం బస్తాలు వ్యత్యాసం ఉన్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కొని తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవా లక్ష కొర్రవీలు పెట్టిన కాళ్ల, వెళ్ల పడిన ధాన్యాన్ని ఎగుమతి చేశారు. ఇదిలా ఉండగా తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున కింటాలుగా 5 కిలోలు చొప్పున జబర్దస్తీగా ముక్కుపిండి రైతుల ధాన్యాన్ని కటింగ్స్ చేయడంతో అందుకు గల కారణాలపై జిల్లా ఉన్నతాధికారుల ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాంతంలోని వ్యవసాయ రైతాంగం క్వింటాలకు 5 కిలోల చొప్పున వరి ధాన్యాన్ని కటింగ్ చేస్తే తాము రెక్కలు ముక్కలుగా చేసుకొని పండించిన శ్రమకు ఫలితం లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితిలు జిల్లాలో అనేక ప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. ప్రధానంగా మిల్లుల వద్ద తరుగు పేరిట బస్తాకు రెండు కిలోలు చొప్పున జబర్దస్తీగా కటింగ్ చేస్తున్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిన సమస్య పరిష్కారంలో మాత్రం మార్పు కనిపించక పోవడంతో కొంతమంది మిల్లర్లు రైతులను నిలువునా దోచుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది నిలువునా దోచుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేస్తున్న మరికొన్ని మిల్లుల యజమానులు మాత్రం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందనంగా తరుగు, తాలు గింజల పేరుతో క్వింటాలకు 5 కిలోల చొప్పున ధాన్యాని దోచుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 968 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నల్గొండ జిల్లాలో 346, సూర్యాపేట జిల్లాలో 296, యాదాద్రి భువనగిరి జిల్లాలో 326 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండాల మండలంలోని 10 పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా 1లక్ష,95వలే 80 బ్యాగులను కొనుగోలు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఐకేపీ ద్వారా 1లక్షల 20 వేల 475 బ్యాగులను కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. తరుగు, తాలు పేరిట రైతులకు శఠగోపం పెట్టిన మిల్లు యజమానులపై జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందించి ఎటువంటి కొరడాజలపిస్తారోనని అన్నదాతలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.



## మూడు గంటలు కరెంటు ఇస్తామని మేనిఫెస్టోలోలో ప్రకటించండి

### మార్కెట్ చైర్మన్ పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే భాస్కరరావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త :** మూడు గంటలు కరెంటు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ప్రజల్లోకి రావాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు,ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు అన్నారు. శనివారం అవంతిపురం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విస్తృత సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4వేల పింఛన్ ఇస్తామని ప్రకటిస్తున్నారని, ముందుగా కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. అక్కడ ఇచ్చే దమ్ములేని కాంగ్రెస్ నాయకులు ఇక్కడ ఇస్తారని ప్రగల్బాలు పలుకుతున్నారని ప్రజలు గ్రహించాలని కోరారు.ఏనాడు వ్యవసాయం చేయని రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ సరిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. ఇలాంటి నాయకుల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏటా 30 వేల కోట్ల నష్టం వస్తున్నా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రాణం పోయినా వ్యవసాయానికి మీటర్లు పెట్టబోమని కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో బడా నాయకుడిగా చలామణి అవుతున్నవారు ఏనాడు జిల్లా అభివృద్ధి కోసం పని చేయక పోగా, తామే కాబోయే ముఖ్యమంత్రులమని ప్రచారం చేసుకుంటున్నట్లు విమర్శించారు.తొమ్మిదేళ్ల కాలంలో 18సార్లు సాగు నీళ్ల అందించిన గొప్పనేత కేసీఆర్ అని, విస్తృత దిగుబడుల ద్వారా తెలంగాణా దేశానికే అన్నపూర్ణగా మారిందన్నారు. త్వరలోనే గోదావరి నీళ్లను నల్గొండ జిల్లాకు తెప్పించే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నాడని, అది జరిగితే ఆయకట్టులో మూడు కార్లు పంటలు పండుతాయన్నారు. కాంగ్రెస్,బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో 1960 మందికి బీసీ రుణాలు అందిస్తున్నామని,అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీ,మంచినీరు అందించి, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు మిల్లర్లకు నూతన పాలకవర్గం సమన్వయం చేస్తూ పాలన సాగించాలని కోరారు. మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్‌గా కుందూరు వీరకోటిరెడ్డి తోపాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయగా అధికారులు, రైస్ మిల్లర్స్ ఆసోసియేషన్ కమిటీ, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీకి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆర్డీఒ చెన్నయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏడీఏ నాగమణి, మార్కెట్ ఎడి శ్రీకాంత్, నాగమణి, కార్యదర్శి శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మూడు గంటలు కరెంటు ఇస్తామని మేనిఫెస్టోలోలో ప్రకటించండి

*మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త*

మూడు గంటలు కరెంటు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ప్రజల్లోకి రావాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు,ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు అన్నారు. శనివారం అవంతిపురం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విస్తృత సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4వేల పింఛన్ ఇస్తామని ప్రకటిస్తున్నారని, ముందుగా కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. అక్కడ ఇచ్చే దమ్ములేని కాంగ్రెస్ నాయకులు ఇక్కడ ఇస్తారని ప్రగల్భాలు పలుకుతున్నారని ప్రజలు గ్రహించాలని కోరారు.ఏనాడు వ్యవసాయం చేయని రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ సరిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. ఇలాంటి నాయకుల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏటా 30 వేల కోట్ల నష్టం వస్తున్నా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రాణం పోయినా వ్యవసాయానికి మీటర్లు పెట్టబోమని కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో బడా నాయకుడిగా చలామణి అవుతున్నవారు ఏనాడు జిల్లా అభివృద్ధి కోసం పని చేయక పోగా, తామే కాబోయే ముఖ్యమంత్రులమని ప్రచారం చేసుకుంటున్నట్లు విమర్శించారు.తొమ్మిదేళ్ల కాలంలో 18సార్లు సాగు నీళ్లు అందించిన గొప్పనేత కేసీఆర్ అని, విస్తృత దిగుబడుల ద్వారా తెలంగాణా దేశానికే అన్నపూర్ణగా మారిందన్నారు. త్వరలోనే గోదావరి నీళ్లను నల్గొండ జిల్లాకు తెప్పించే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నాడని, అది జరిగితే ఆయకట్టులో మూడు కార్లు పంటలు పండుతాయన్నారు. కాంగ్రెస్,బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో 1960 మందికి బీసీ రుణాలు అందిస్తున్నామని,అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీ,మంచినీరు అందించి, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు మిల్లర్లకు నూతన పాలకవర్గం సమన్వయం చేస్తూ పాలన సాగించాలని

# సమస్యలు పరిష్కారించాలంటూ..పట్టణంలో భారీ ర్యాలీ,అంబేద్కర్ విగ్రహానికి వినతి

*మిర్యాలగూడ రూరల్, జూలై 15 ప్రభాతవార్త*

అరకొర వేతనాలతో ఉన్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హతల ప్రకారం ఉద్యోగన్నతి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరారు. ఈ మేరకు సిఐటియూ, ఎఐటియుసి, టిజిపికెబియు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో మా న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా సంఘం మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య అధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, పిఆర్సీలో



ప్రకటించిన విధంగా కనీస వేతనాన్ని అమలు చేయడంతో పాటు, అర్హులైన వారందరినీ క్రమబద్దీకరిచాలని ప్రత్యేక గ్రాండ్ ద్వారానే వేతనాలను అందించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి పెండింగ్ వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంజి బిక్షం, శివ, అనూక్, దైద నాగయ్య, సైదులు,బుచ్చయ్య, వీరస్వామి, సైదయ్య, నాగయ్య, లక్ష్మయ్య, , సైదమ్మ, వెంకేశ్వర్లు, వి.సైదులు, కోటయ్య, శ్రీను, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోదొంగ అరెస్ట్, రూ.6లక్షల విలువ గల 6 ఆటోలు స్వాధీనం

*నల్లగొండటౌన్ జూలై 15 ప్రభాతవార్త*

ఆటోల దొంగను అరెస్ట్ చేసి నిందితుడి వద్ద నుండి రూ.6లక్షల విలువ గల ఆరు ఆటోలను స్వాధీనపరుచుకొని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో గతకొద్దిరోజులుగా ఆటోలు దొంగతనం జరుగుతున్న తరుణంలో గతనెల 22న నల్లగొండ పట్టణానికి చెందిన రఫీక్ అహ్మద్ మీర్‌బాగ్ కాలనీలో పార్కింగ్ చేయగా దొంగతనం రిగిందని టు టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై విచారణలో భాగంగా శనివారం హైద్రాబాద్‌లోని గపూరియా మజీద్ దగ్గర బొంగు ఖార్కానా, వొట్లపల్లి, ఫలక్నామా నేరస్తులు ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ సురభి సంపత్ తన సిబ్బందితో అక్కడకు వెళ్లారు. నేరస్తుడైన మహ్మద్ సలీంను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతని సొంత అలు ్లడు సమీర్‌తో కలిసి 8ఆటోలు దొంగతనం చేశామని ఒప్పుకున్నారు. జనవరి 2023లో అనంతపురంలో ఒక ఆటో,ఏప్రిల్‌లో మహబూబ్‌నగర్‌లోని భూత్పూర్‌లో ఒక ఆటో, ఏప్రిల్‌లో జహీరాబాద్‌లో ఒక ఆటో, జూన్‌లో మహబూబ్‌నగర్‌లో ఒక ఆటో దొంగతనం చేశామని తెలిపారు. గతనెల 22న నల్లగొండకు వచ్చి రాత్రి సమయాల్లో వీధులలో తిరుగుతూ హైద్రాబాద్ రోడ్‌లో మీర్‌బాగ్ కాలనీలో ఇంటి ముందు ఒక ఆటో దొంగతనం చేశారు. 26ననల్లగొండకు వచ్చి మిర్యాలగూడ రోడ్డులోని లక్కీ వైన్స్ ముందు ఒక ఆటో పార్క్ చేసి ఉండగా దొంగతనం చేశారు. జూన్‌లో విజయవాడలో ఒక ఆటో, జూలైలో హైద్రాబాద్‌లో అత్తాపూర్‌లో ఆటోను దొంగిలించారు. దొంగిలించిన 8 ఆటోలలో 6 ఆటోలు మహ్మద్ సలీం వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన రెండు ఆటోలతో నేరస్థుడు సయ్యద్ సమీర్ పరారీలో ఉన్నాడు. ఇట్టి కేసును డిఎస్పి సూచన మేరకు టు టౌన్ ఎస్ఐ నాగ దుర్గా ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ నాగరాజు, సిబ్బంది మహమ్మద్ శంశోద్దీన్, ఎస్.శంకర్, బాలకోటిలను డిఎస్పి అభినందించారు.

# బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బట్రాజు సంఘం అధ్యక్షుడు దేవరాజు సంపత్‌రాజు జన్మదిన వేడుకలను శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బట్రాజ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నరసింహ రాజు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బట్రాజు యువజన సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ దేవులపల్లి కార్తీక్‌రాజు, ప్రధాన కార్యదర్శి భాస్కరుని శ్రీనివాస్‌రాజు, నాయకులు అంబటి రామరాజు, సంజయ్‌రాజు, నాగేంద్ర రాజు, శ్రీకాంత్ రాజు, చంతన్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూలై 15 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ ల క్ష్మి న ర సి ం హ స్వా మి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు



కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పంచాయతీ కార్మికుల సమ్మెతో తప్పని తిప్పలు..

## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన గ్రామ సర్పంచి

*కట్టంగూర్, జూలై 15 ప్రభాతవార్త*



గ్రామ సర్పంచి ట్రాక్టర్ డ్రైవర్‌గా మారి చెత్తను సేకరిస్తున్న సంఘటన కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకొంది. గత పది రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది విధులు బహిష్కరించి మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మె కారణంగా గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. దాంతో గ్రామ సర్పంచి పులిగిల్ల అంజయ్య తన వెంట సహాయకుడిని తీసుకొని స్వయంగా తానే ట్రాక్టర్ డ్రైవర్‌గా మారి గ్రామంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు. సర్పంచే కార్మికుడిగా మారి చెత్తను సేకరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల అంజనేయులు, పెంజర్ల కృష్ణకుమార్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడులు..బెల్లం, నాటుసారా స్వాధీనం

*ఐలాపురం(మిర్యాలగూడ క్రైం), జూలై 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం ఐలాపురంలో ఎక్సైజ్ పోలీసుల దాడిలో భాణావత్ వెంకటేశ్వర్లు వద్ద నాటుసారాకు ఉపయోగించే 8 క్వింటాళ్ల బెల్లం, 10 కిలోల పటిక, 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిందితుడు గత కొంతకాలంగా నాటుసారా తయారు చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడి చేయగా ట్రాక్టర్ ట్రాలీలో దాచిపెట్టిన బెల్లం, పటిక, నాటుసారాను, నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు డి.రామకృష్ణ, వై.లావణ్య, ఎస్‌కె పర్వీన్, సిబ్బంది వెంకట్, సుభాష్, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెరల్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త*

పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌లు మాట్లా డుతూ బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండి మన సాంస ్కృతి,సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ అనేక నృత్యకార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పథకాలను అమలు చేయుటలో అధికారులు శ్రద్ధ చూపాలి

## జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్

ఆత్మకూర్ఎస్, జూలై 15, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు ఈ రెండు నెలల్లో అధికారులు శ్రద్ద చూపాలని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసబ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రబుత్వ పనుల శంకుస్థాపనకు సూర్యాపేటకు విచ్చేస్తున్న సందర్భంగా సర్పంచులు ప్రజా ప్రతినిదులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్వింటాలకు ధాన్యాన్ని మినహాయించుకుని అధికారులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పాతర్లపాడు గ్రామ సర్పంచ్ మల్లయ్య ఎంపీటీసీ మల్లయ్యలు అదికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని స్థానిక ఎంపీటీసీ మిర్యాల వెంకటరెడ్డి ఆరోపించారు. తాగునీరు సమస్య గ్రామాల్లో ఎక్కడ ఉన్నా సమస్యను నీటి పారుదల శాఖకు తెలియజేసినట్లయితే మంత్రి సహకారంతో పరిష్కరిస్తామని రవికుమార్ తెలిపారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె కారణంగా



గ్రామపంచాయితీలో చెత్త పేరుకుపోయిందని పాఠశాలల్లోనూ పారిశుద్ధ్య పనులు పెండింగ్‌లో ఉన్నట్లు తుమ్మల పెన్‌పహాడ్ సర్పంచ్ ఎల్లాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత వైస్ ఎంపీపీ వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తాసిల్దార్ పుష్ప, ఎంఈఓ దారాసింగ్ వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై 15 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులు గత పది రోజులుగా వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామపంచాయితీల్లో మురికి పనుల వలన అనేక మంది కార్మికులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి ప్రదర్శించడం సరైంది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



ధనియాకుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, ఆ సంఘం మండల కార్యదర్శి వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, ఒగ్గు మట్టయ్య, ఎల్లమ్మ, ముత్తమ్మ, సైదులు, రవి, రణపంగ శ్రీను, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమ్మెకు దళిత సంఘాల సంఘీభావం

పెన్‌పహాడ్, జూలై 15 ప్రభాతవార్త

గత పది రోజులుగా గ్రామపంచాయితీ వర్కర్లు తమ డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నందున శనివారం మండల కేంద్రంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా ఇంచార్జి దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులతో సమానంగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, ప్రమాదంలో మరణిస్తే రూ. 10 లక్షల ప్రమాద భీమా, సాధారణ మరణం సంభవిస్తే ఇన్స్యూరెన్స్ విధానం కావాలని సమ్మె చేయడం న్యాయమైందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మీసాల పిచ్చయ్య, నాయకులు గంగారపు సైదులు, కత్తి



రవీందర్, పల్లె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిని పరామర్శించిన వైస్ ఎంపిపి

పెన్‌పహాడ్, జూలై 15 ప్రభాతవార్త



మండల పరిషత్ అధ్యక్షుడు నెమ్మాది భిక్షం ఇటీవల ఎడమ కాలుకు శస్త్రచికిత్స జరగడంతో శనివారం వైస్ ఎంపిపి గార్లపాటి సింగారెడ్డి ఎంపిపి ఇంటి వద్దకు వచ్చి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# గీత సంఘం అధ్యక్షుడిగా వెంకన్న

పెన్‌పహాడ్, జూలై 15 ప్రభాతవార్త



పెన్‌పహాడ్ గ్రామ గీత కార్మిక సంఘం అధ్యక్షులుగా గ్రామానికి చెందిన మామిడి వెంకన్న ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను శనివారం స్థానిక గీత కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టారు. కాగా ఉపాధ్యక్షులుగా మామిడి సైదులు, కార్యదర్శిగా దండేంపల్లి సైదులు, కోశాధికారిగా చెనగాని రాంబాబు, సలహాదారుడిగా మామిడి బజారుతో పాటు మరి కొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నిక పట్ల సహకరించిన గీత కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు సురుగు నాగశంకర్, కొండా సైదులు, అయోధ్య నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి: ఎన్ఎస్‌యుఐ


ఆలేరు, జూలై 15, ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కర్రె అజయ్, పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి కాంద్రాజు శివశంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి సురేష్‌గౌడ్, దడిగే అనిల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మొరిగాడి సాయిరాం, జి. సాయినాథ్, మొక్క రాజు, కుండే శివ, పల్లె మదు, లాలూ ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టి యూత్ బిల్లింగ్ కోసం వినతిపత్రం అందజేత

ఆలేరు, జూలై 15, ప్రభాతవార్త:



ఆలేరు మైనారిటీ యూత్ బిల్డింగ్ కొరకు ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మైనార్టి యూత్ బిల్లింగ్ కోసం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సదర్ అజ్మాత్, కోప్షన్ మెంబర్ మోహమ్మద్ రియాజ్, మైనార్టి పట్టణ కమిటీ అధ్యక్షులు షాబు, అంజద్, జమాల్, ఫయాజ్, సోను, పుట్ట మల్లేష్, మైనారిటీ యువకులు ముజాహిద్, ఇసాక్, సాజిద్, అప్రిడ్, అబిద్, సమీర్, అబ్దుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవం సంచికను ఆవిష్కరించిన ఎస్ఐ

ఆలేరు, జూలై 15, ప్రభాతవార్త:

వార్త జాతీయ దినపత్రిక 27వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ వెంకట శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు 27 సంవత్సరాల నుండి వార్త పేపర్ పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠకులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరి ఎన్నో సేవలు చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో పాఠకులకు గొప్ప గొప్ప వార్తలు అందించాలని కోరారు. ఏఎస్ఐ మోహన్, కిరణ్, వెంకటేశం, ప్రదీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రా ష్ట ప్రభుత్వం విఫలం

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్ అన్నారు. శనివారం ఆయన పోచంపల్లిలో జరుగుతున్న సమ్మెకు హాజరై మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేసి వారికి ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనాలను మలలు చేయాలని వారు కోరారు. మీతో పాటు మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,



కార్యదర్శులు భిక్షం ఈశ్వం, గ్రామపంచాయతీ కార్మికులు ఛాంద్‌పాషా, లింగస్వామి, బాబు, భీమయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల రాస్తారోకో

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథఖం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 6వ రోజు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎం.డీ.ఇమ్రాన్ మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు కోసం గత 6 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. పేద కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరైంది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లులు, ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించకుంటే




సమ్మె ఎన్ని రోజులైనా కొనసాగించడానికి ఏఐటీయూసీ సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు అన్నేమైన వెంకటేష్, భారతమ్మ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ భేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, అనసూర్య, లక్ష్మీ, స్వప్న, సంధ్య, సామల పద్మ, నిర్మల, అరుణ, వసంత, యాదమ్మ, రాజమ్మ, వాణి, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల వృత్తిదారులకు రుణం ఒకే దఫాలో అందరికి ఇవ్వాలి

భువనగిరి, ప్రభాతవార్త :

బీసీ కులవృత్తిదారులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష రుణ సదుపాయం ఒకే దఫాలో అర్హులందరికి ఇవ్వాలని శనివారం కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ .. బీసీలకు ఇచ్చే రూ.1లక్ష సదుపాయం మాత్రమే కాబట్టి కాలయాపన లేకుండా ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణసదుపాయం కల్పించాలని, అతి తక్కువ సమయం ఇవ్వడం కులం ఆదాయం పత్రాలు వంటి షరతులు చాలా మంది బీసీ ధరఖాస్తు చేసుకోలేకపోయారని, వృత్తి నైపుణ్యం ఉన్నప్పటికి ఆర్థికంగా వెనుకబడిన బీసీ కులాలు వృత్తికి సంబంధించిన పరికరాలు సమకూర్చుకుంటారని, చిత్తుశుద్ధి ఉంటే బీసీ రుణ సదుపాయాలను నెలనెలా కాకుండా ఒకేసారి ఇవ్వాలని, భువనగిరి పట్టణంలో దాదాపు 850 మంది వారందరికి ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా రుణాలను నెల రోజుల్లో అందించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన అన్ని బీసీ సంఘలతో కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాలు




చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కదువు సోమయ్య, నక్కల ఆదినారాయణ, పచ్చల జగన్మోహన్, పిట్టల బాలరాజు, తాడూరి నరసింహా, సయ్యద్ ముల్తానిషా, పార్వతి, మల్లేష్ సాదు విజయ్, ఎం.డీ.యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన పోచంపల్లి చీర విశిష్టత

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

పోచంపల్లిలో నేసిన చీరలంటే ఉభయ తెలుగు రాష్ట్రాలలోని మహిళందరికి మక్కువే. ప్రజల నుండి ఆధారణ కూడా బాగా ఉంటుంది. ఈ చీరలు ఎవరినైనా ఆకటు కుంటాయన్నదానికి అతి పెద్ద రుజువు అత్యంత అరుదైన సంఘటన చోటుచేసుకుంది. సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పోచంపల్లిలో నేసిన చీరను ఫ్రాన్స్ మొదటి మహిళకు నరేంద్రమోడీ బప చుమతిగా అందజేశారంటే అతిశ యోక్తి కలుగకమానదు. వివరాలలోకి



వెళితే .. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకమైన కానుకలను ఆ దేశ అధ్యక్షుడు మాక్రాన్‌కు అందజేశారు. గంధపు చెక్కతో తయారు చేసిన సితార్‌ను ఆయనకు గిఫ్ట్‌గాఇచ్చారు. ఈ సితార్‌పై సరస్వతిదేవి, గణేశుడి ప్రతిమ, భారత సంస్కృతి ప్రతిబింబించేలా నెమలి చిత్రాలతో అందంగా తయారు చేశారు. ప్రథమ మహిళ బ్రిగిట్టే మాక్రాన్‌కు తెలంగాణ పోచంపల్లి సిల్క్ చీరను శాండిల్‌వుడ్ బాక్స్‌లో పెట్టి ఇచ్చారు. ఈ వార్త విన్న పోచంపల్లి ప్రజానీకం ఆనందానికి అవధులు లేవు.

# స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



రెడీమేడ్ బంగారు నగలు మార్కెట్‌లోకి రావడంతో స్వర్ణకారుల వృత్తి ప్రశ్నార్ధకరంగా మారిందని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల స్వర్ణకార సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. దళిత బంధు మాదిరిగా స్వర్ణకారులకు రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించి, 50 ఏళ్ళు దాటిన ప్రతి స్వర్ణకారుడికి రూ.3వేల పెన్షన్ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మలకు వృత్తిని ప్రోత్సహించేందుకు అధునాతన యంత్రాలను సబ్సీడీపై అందించాలని అన్నారు. స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు సిద్ది విజయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు కే.సంతోష్‌కుమార్, శ్రీకాంతాచారి, సత్యనారాయణచారి, నరసింహాచారి, భిక్షమాచారి, మండల నాయకులు నంగునూరి రమేష్, సత్యనారాయణచారి, కొల్లోజు సంతోష్, రాజు, బ్రహ్మం శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



# యాదాద్రిలో దేవస్థానంలో ఐఫోన్‌ను దొంగలించిన వ్యక్తిని పట్టుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయ పరిధిలోని సెల్ కౌంటర్ నండి ఐఫోన్‌ను దొంగలించిన వ్యక్తిని యాదాద్రి ఎస్పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. భక్తుల, సెల్ కౌంటర్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కొండపైన సెల్ఫోన్ కౌంటర్ నందు ఉన్న రెండు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా ఒక వ్యక్తి ఐఫోన్ దొంగలించినట్టుగా ఎస్పీఎఫ్ జమిందార్ రామకృష్ణ, సిబ్బంది గుర్తించి వెంటనే కలిసి ఆ వ్యక్తిని పట్టుకుని విచారించగా సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి అని, పేరు నవీన్‌గా గుర్తించారు. తను దొంగలించిన ఐఫోన్ స్వాధీనం చేసుకుని స్థానిక యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ వారికి అప్పగించినట్టుగా టీఎస్పీఎఫ్ డీఎస్పీ జీ.బాబురావు తెలిపారు.


# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల రాస్తారోకో

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథఖం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 6వ రోజు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎం.డీ.ఇమ్రాన్ మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు కోసం గత 6 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. పేద కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరైంది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లులు, ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఎన్ని రోజులైనా కొనసాగించడానికి ఏఐటీయూసీ సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు అన్నేమైన వెంకటేష్, భారతమ్మ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ భేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, అనసూర్య, లక్ష్మీ, స్వప్న, సంధ్య, సామల పద్మ, నిర్మల, అరుణ, వసంత, యాదమ్మ, రాజమ్మ, వాణి, అండాలు, తదితరులు పాల్గొన్నారు.


# శ్యాంసుందర్ ఖబర్ధార్ ..!

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

శుక్రవారం బిజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ చిన్న కందుకూరు గ్రామం వచ్చి అక్కడ అభివృద్ధి జరగట్లేదని స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవట్లేదని ఎమ్మెల్యే మెడలు వంచి పని చేపిస్తానని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. స్థానికంగా అభివృద్ధి జరుగుతుందా లేదా అనేది తెలవకుండా మాట్లాడడం మంచిది కాదని, మా ఎమ్మెల్యే ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే తెలవకుండా ఒక మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా మొడలు వంచి పని చేపిస్తా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదని ఘాటుగా స్పందించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తోటకూరి బీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కారే వెంకటయ్య, నాయకులు మిట్ట వెంకటయ్య, తదితరులు మాట్లాడారు.

# దిర్శించర్ల పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం..

నేరేడుచర్లటౌన్ జూలై 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో అందరి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తా మని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బట్టు మధు అన్నారు. దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి ఉపాధ్యాయులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో మెరుగ్గా ఉండి విద్యాసంవత్సరం విజయవంతంగా ప్రారంభించుకున్నామని, మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు మెరుగయ్యాయని అన్నారు. గత ఎస్ఎస్సీ పరీక్షల్లో సైతం ఉత్తమ ఫలి తాలు సాధించిన విషయం గుర్తు చేసుకుంటూ అదే మాదిరి ఈ విద్యాసంవత్సరం కూడా గ్రామపెద్దలు, దాతలు అందరినీ సమన్వయం చేసుకొని పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తల్లిదండ్రులు ఎస్ఎంసి సహకారంతో మెరుగైన ఫలితాలు



సాధించగలమని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి, ఎస్ఎంసి సభ్యుడు కుంటిగొర్ల సైదులు, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎస్‌కె.సబియ, జి.శ్రీనివాస్, బి.శంకర్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది కోర్కెలను ప్రభుత్వం అమలు చేయాలి

మేళ్ళచెరువు జూలై 15 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం 10వరోజు మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శిబిరంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిటిసిలు అబ్బూరి రామకృష్ణ, మారిశెట్టి శివరాణి అప్పయ్యతరావు, అన్నెపంగు శంభయ్య శిబిరంలో పాల్గొని మ ద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి పద్మగోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గ్రామపంచాయితీ సిబ్బంది న్యాయమైన కోర్కెలను అమలు చేసి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న అందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, వారి న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి అందరికీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో కాకునూరు కామేశ్వరమ్మ వెంకటరెడ్డి, బుస్సా పద్మ అప్పారావు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, కరుణాకర్, సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి



మల్లికార్జునరావు, జనిగ వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడి సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కీతవరపు సైదులు, భూక్యా సైదా, చలమల వెంకటేశ్వర్లు, మోషయ్య, నాగిరెడ్డి, కాశీనాధం, వీరయ్య, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించి, వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ భద్రత కల్పించి, 26 వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు అండగా ఎర్రజెండా సీపీఐ ఎప్పుడు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు దాసరి బాలయ్య, మండల నాయకులు కోట యాదయ్య, కార్మిక సంఘం అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం, కోశాధికారి తూటీ కృష్ణ, ప్రచార కార్యదర్శి బూషి శేఖర్, ధనావత్ మల్లేష్, రాజు మహేష్, కార్యవర్గ సభ్యులు, కార్మికుల పలుగుల ప్రశాంతి, ఆశీర్వాదం భువనేశ్వరి, వరమ్మ, బాలమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా గుండెబోయిన బాలుయాదవ్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుండెబోయిన బాలు యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నియమకానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



మధుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నందరాజ్ గౌడ్, తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చైతన్య మహేందర్‌రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన జీపీ కార్మికులు

వలిగొండ, ప్రభాతవార్త ::

వలిగొండ మండల కేంద్రంలో పంచాయతీ ఉద్యోగుల సమ్మె శనివారానికి 10వ రోజుకు చేరుకుంది. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తూ శనివారం స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జేఏసీ రాష్ట్ర నాయకులు వడ్డేబోయిన వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, కొండే నర్సింహా, ఎడవెల్లి ఎలమయ్య, సురారం మధు, నిలరాజు, పోలేపాక రాజు, కందుల లింగాస్వామి, కే.శ్రీనివాస్, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, కొసల్ల మట్టిపెల్లి లింగస్వామి, దేశపాక అంజయ్య, గంగాపురం సురేందర్, పోలేపాక లలిత, రేణుక, ఇక్కుర్తి పుష్ప, బుంగమట్ల శంకరయ్య, మైసోల్ల లక్ష్మయ్య, భారతమ్మ, లింగమ్మ, సుగుణమ్మ, శ్రీరాములు, మల్లయ్య, కందుల ఉప్పలయ్య, రాము,ఉదయ్, వివిధ గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో 51ని రద్దు చేయాల్సిందే

గుండాల ప్రభాతవార్త:



జీఓ 51 రద్దు చేసి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని జేఏసీ గౌరవ అధ్యక్షులు యమగాని గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన గుండాల మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సార్వత్రిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. జేఏసీ పిలుపుమేరకు వంటావార్పు కార్యక్రమంతో ప్రభుత్వానికి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఇటుకల పరశురాములు, వల్లాల శ్రీశైలం, రామకృష్ణ, గిరిబాబు, శ్రీశైలం యాదయ్య, బూడిద రాములు, లవ కుమార్, అరవింద్, కట్కూరి రేణుక, అనిత, బుచ్చమ్మ, చంద్రమ్మ, ప్రసన్న, కుమార్, అంబాల బాష, బట్ట యాదగిరి, ఎర్రవెల్లి సోమయ్య, ఆవుల నూరి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త



## మత్స్యసహకార సంఘం అధ్యక్షుడిగా రామయ్య

నేరేడుచర్లటౌన్ జూలై 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో మత్స్యసహకార సంఘం శనివారం సమావేశమై నూతన కార్యవర్గాన్నిఎను్నకున్నారు. అధ్యక్షుడిగా మెరుగు రామయ్య, ఉపాధ్యక్షునిగా మెరుగు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మెరుగుసతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఛీఫ్ రిమోటర్, జిల్లా ముదారాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య, పంగ శ్రీను,సహకార ఎన్నికల అధికారి రవి, అంబేద్కర్, నాగరాజు, సంఘ కార్యవర్గసభ్యులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మెకానిక్ శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నేరేడుచర్లటౌన్ జూలై 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల ఆటోనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నేరేడుచర్లలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ట్రాక్టర్ మెకానిక్ శేఖర్ కుటుంబ సభ్యులకు రూ.52,500లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మాజీ వైస్ సర్పంచ్ శ్రీనివాస్, నియోజకవర్గ ట్రాక్టర్ మెకానిక్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆటోనగర్ అధ్యక్షుడు కోటి కాశిం, మీరా నాజర్, శ్రీనివాస్, చారి, భాస్కర్‌రావు, సోమా చారి, వెంకటయ్య, నాగరాజు, ఐల శ్రీను, నరసింహారావు, వీరయ్య, సైదులు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు.గత 10రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయితీ సిబ్బంది సమ్మె నిర్వహిస్తున్నారు. శనివారం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. సిబ్బందికి కనీస వేతనం రూ.21,000 పెంచాలని, ప్రమాదవశాత్తుమృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్‌కె.హసన్‌మియా, మల్లయ్య, మరియమ్మ, సరిత, రాములు, నాగరాజు, నవీన్, కనకయ్య, వీరారెడ్డి, సత్యనారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి ఔదార్యం చాటుకున్న 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్.



**సూర్యాపేట, జనవరి 15(ప్రభాతవార్త):**

బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రప్రాకర్45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, కృపాకర్ ప్రజలకు తన వంతు సేవలు అందిస్తూ వార్డు ప్రజలకు అండగా నిలిచే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రప్రాకర్ , 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ లు మరొకసారి ఔదార్యం చాటుకున్నారు.... 45 వ వార్డు నందు నివాసం వుంటున్న నారసయణ దాసు కవిత బైక్ మీద నుండి కిందపడి చేయి విరగడంతో అమ్మ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గండూరి పావని క్రప్రాకర్ లు అమ్మ హాస్పిటల్ కు వెళ్లి కవిత ను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 30,000/- ఆర్థిక సహాయం చేశారు. త్వరగా కోలువాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# మినీ గురుకుల ఉద్యోగుల ధర్నాకు, అధికారులకు వినతి పత్రం



**చివ్వేంల, జనవరి 15(ప్రభాతవార్త):**

ఈనెల 18 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన మినీ గురుకులంలో (బాలికలు) పని చేస్తున్న ఉద్యోగులు ధర్నాకు సంబంధించి శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, మండల తహసిల్దార్ రమణరావు కు, మినీ గురుకుల ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా పిలుపులో భాగంగా ముందస్తుగా అధికారులకు వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగిస్తామని తెలిపారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో బి.ప్రతిభ, డి శ్రీలత,బి.ఉమ తదితరులు ఉన్నారు.

# మొహమ్మద్ ఉస్మాన్ అన్సారి చాలా పెద్ద దేశభక్తులు



**సూర్యాపేట, జనవరి 15(ప్రభాతవార్త):**

భారతదేశ మహా సైన్యాధికారి బ్రిగేడ్ మహమ్మద్ ఉస్మాన్ అన్సారి 111వ జయంతి సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ లో ఈ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ హాజరై మాట్లాడుతూ మహమ్మద్ ఉస్మాన్ అన్సారి ఒక సెక్యులర్ భావజాలం గల ఉన్నతమైన వ్యక్తి అని కీర్తించారు ఆయనకు మహా వీర్ చక్ర బిరుదు ప్రదానం చేయడం జరిగిందని అన్నారు భారతదేశంలో ఉండి పాకిస్తాన్ దేశంతో పోరాడుతూ వీర మరణం పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎండి ఖాలేద్ అహ్మద్ . మాట్లాడుతూ మొహమ్మద్ ఉస్మాన్ అన్సారి చాలా పెద్ద దేశభక్తులని అన్నారు భారతదేశ విభజన సందర్భంగా పాకిస్తాన్ ఆయనను ఆహ్వానిస్తూ ఆర్మీ సుప్రీం జనరల్ గా నియమిస్తామని చెప్పినా ఆయన భారతదేశానికే సేవ చేస్తానని నిర్ణయించుకున్నారని దేశం కోసం వీరమరణం పొందారు అన్నారు. అందుకే ఆయనకు. నౌ షేర్ కా షేర్ అనే బిరుదు కూడా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు సయ్యద్ సలీం. రిటైర్డ్ హెచ్ఎం హమీద్ ఖాన్ , ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పేరు మీద గల బ్రోచర్ని బుక్స్ కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బైరు వెంకన్న గౌడ్. ఓం రషీద్. అయుబ్ ఖాన్. గౌస్ ఖాన్. కళాశాల ప్రిన్సిపాల్ వినోద . కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

## - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



**మునుగోడు జూలై 15 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కొరటికల్ గ్రామం నుండి చండూరు మండలం సిద్ధపల్లి గ్రామంవరకు ఉన్న 5కి.మీ.మట్టి ఒడ్డును రూ.3 కోట్ల 45లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చిత్రపటానికి సర్పంచ్ వల్లూరి పద మ్మ, ఉపసర ్పంచ్ ఎల్లంకి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర ్పంచ్ మాట్లాడుతూ గత ఉప ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ ప్రజలు రోడ్డులేక ఎన్నో ఏళ ్లగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతంలో పాలించిన పార్టీలు, ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు మద్దతు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బిటి రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ కమిటి డైరెక్టర్ మామిళ్ల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిసి లక్ష్మమ్మ బీరప్ప, సీనియర్ నాయకులు దండు యాదయ్య, నరసింహ, అంజయ్య, పర్వతం, గుర్రం శేఖర్, వెంకన్న, శ్రీశైలం,పాండు, దయాకర్, మల్లేష్, రొమ్ముల రవి, సత్తయ్య, రమేష్, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు స్దానిక సమస్యలపై స్పందించండి

**రామన్నపేట, జూలై15 ప్రభాతవార్త**

అధికారులు, ప్రజాప్రతినిధులు స్దానిక సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సి.పి.యం మండల నాయకులు కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని చాకలి కుంట నుండి ప్రభుత్వ హస్పిటల్ వరకు వరదకాల్వ నిర్మాణం చేయాలని, ఈ విషయంపై ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని వీధులలో సి.సి రోడ్లను ఏర్పాటు చేయాలని, పట్టణంలో కృష్ణానీరు వృధాగా పోకుండా అరికట్టి ఇంటింటికీ పైపులైన్లు ఇవ్వాలన్నారు. బి.సిలకు ఇచ్చే లక్షరూపాయలు, అలాగే గృహలక్ష్మి ద్వారా ఇచ్చే డబ్బులను గ్రామపంచాయితీ సభల ద్వారా తీర్మాణం చేసి అందివ్వాలని, పట్టణంలో దళితబంధును అమలు చేయాలని, మహిళా సంఘాలకు త్వరగా రుణాలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో గొరిగె సోములు, భావండ్లపల్లి సత్యం, రాచాల రమేష్, మునికుంట్ల లెనిన్, పల్లె సత్యం, కుందూరు వెంకటేశం పాల్గొన్నారు.




# వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

**మేళ్ళచెరువు జూలై 15 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో శనివారం శనిత్రయోదశితో కలిసి వచ్చిన మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్స వ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహాగణపతి హోమములు, వాస్తుపూజ, సకల దేవతల ఆహ్వానము, మాంగల్యధారణ, జిలకరబెల ్లం, తలంబ్రాలు, మంగళహారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, అన్నప్రసాద వితరణతోపాటు శనిత్రయోదశి అభిషేకములు శాస్రోక్తంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జ ల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకుబీరువాలు అందజేత

## - కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ

**మునుగోడు జూలై 15 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని అంగన్వాడి సెంటర్లకు గ్రామపంచాయితీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహగౌడ్ తన ఖర్చులతో బీరువాలు అందజేశారు. గత వారం రోజుల క్రితం మండలకేంద్రంలోని 4, 5 అంగన్వాడి సెంటర్ల టీచర్లు సెంటర్లలో రికార్డులు, సామాగ్రి భద్రపరిచేందుకు బీరువాలు లేక ఇబ్బందులు పడుతున్నామని పాలకూరి నర్సింహగౌడ్‌కు తెలపడంతో వెంటనే స్పందించి శనివారం బీరువాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు పాలకూరి నర్సింహ రమాదేవి దంపతులను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్‌వైజర్ రంగమ్మ, అంగన్వాడి టీచర్లు విక్టోరియా, పారిజాత, ధనమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరై ఆర్థిక సహాయం అందించిన నారబోయిన రవి

**ముదిరాజ్మునుగోడుజూలై15 ప్రభాతవా ర్త**



మండలకేంద్రానికి చెందిన దొమ్మాటి పార్వతమ్మ దశదిన కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయినరవి ముదిరాజ్ హాజరై రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. గత వారంరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీక్, బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల కార్మిక విభాగం అధ్యక్షులు కట్కూరి శంకర్, సీనియర్ నాయకులు బండారు మల్లేష్, అబ్బానబోయిన మల్లయ్య, దొమ్మాటి కృష్ణ, దోమ్మాటి బ్రహ్మయ్య, దోమ్మాటి సత్యనారాయణ, భూషిపాక నర్సింహ, తిరుమని శ్రీను, చిలువేరు స్వామి,ఎరుకొండ గురవయ్య, దోమ్మాటి లింగస్వామి, గోదాల సాగర్‌రెడ్డి, నారబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కార్పోరేషన్ లోన్లు ప్రతి ఒక్కరికి అందించాలి

## ...కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ నాయకులు



చండూరు రూరల్,15జూలై,(ప్రభాతవార్త): అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాలనుండి బిసిలను పట్టించు కోని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన బిసి చేతి వృత్తి కులాలకు లక్ష రూపాయల సాయం అందిస్తామని చెప్పి మరోమారు మోసం చేసే ప్రయత్నం చేస్తుందని చండూరు కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు బురుకల దశరథ ఆరోపించారు. శనివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం 15కులాలను మాత్రమే పరిగణలోకి తీసుకుని మిగతా కులాలను దూరం చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం మొత్తం 5.26లక్షల మంది ధరఖాస్తు చేసుకుంటే కేవలం 400కోట్లు మాత్రమే కేటాయించి, కేవలం అధికారపార్టీ కార్యకర్తలకే పంచే కార్యక్రమం పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ పక్షాన తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ లోన్లు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కేవలం అప్లై చేయడదంద్వారానే వంద కోట్లు రాబట్టి ఈ ప్రభుత్వం ఖజనాను నింపు కుందని,గత ఎన్నికల్లో సైతం ఫెడరేషన్ లోన్లు అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇప్పుడు బిసి కుల వృత్తుల లోన్లుఅని మరోమారు మోసం చేసే ప్రయత్నం చేస్తుందని,కేవలం ఎన్నికలకోసమే ఇలాంటి పథకాలు పెడుతున్న బిఆర్ఎస్ పార్టీని త్వరలో జరిగే ఎన్నికలలో ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి సెల్ మున్సిపల్ అధ్యక్షులు గండూరి నరసింహ,మాజీ ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్, సీనియర్ నాయకులు పన్నాల లింగయ్య, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు తమ్మడబోయిన సైదులు,సోము లింగస్వామి, గంటెకంపు అశోక్, ఇటిక శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కోలో కళాశాలలో మెరియన్ టోర్నమెంట్

చండూరు,15జూలై,(ప్రభాతవార్త): చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో ముందుండాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో ఆసక్తి కనబరచాలని, ఉద్యోగరీత్యా క్రీడారంగ సర్టిఫికెట్లు అవసరమవుతాయని తెలిపారు. రెడ్, బ్లూ, ఆరెంజ్ ,ఎల్లో గ్రూపులుగా విభజించి ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలలో పాల్గొని ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ మెరియన్




క్రీడలు ఈనెల చివరినుండి ఆగష్టు 15వరకు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థులకు 15 ఆగష్టున బహుమతులను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ నరేష్, అధ్యాపకులు వినోద్ కుమార్, నరసింహచారి, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కృష్ణయ్య, మహమూద్, అనిత, మధుర, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ ఆఫీస్ ముందు వంటావార్పు కార్యక్రమం

కేతేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త): కేతేపల్లి మండలంలో ఎంపిడిఓ ఆఫీస్ ముందు పదవ రోజు సమ్మెలో భాగంగా శనివారం రోజున శిబిరం వద్దనే వంటావార్పు నిర్వహించి ఇక్కడే భోజనం చేయడం జరిగింది. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారంగా కనీస వేతనం రూ. 19500లు చెల్లించాలని ప్రమాద భీమా రూ. 10లక్షలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, గత పదిరోజులుగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తూ శనివారం వంటా వార్పు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వంలో స్పందనలేదు. ప్రభుత్వం స్పందించకపోతే నీటి సరఫరా నిలిపివేసి సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని కార్మికులు మాట్లాడారు. యూనియన్ మండల అధ్యక్షులు ఏ.కోటయ్య, జి. ఆశీర్వాదం, ఎం. సైదులు, లింగయ్య, వెంకటాచారి, చంద్రయ్య, వెంకటయ్య, భద్రయ్య, దేవయ్య, నరేందర్, పరమేష్, విజయ్‌కుమార్, ఆదామ్, మంగమ్మ, జ్యోతి,



శోభ, యాదగిరి, సైదులు, మారయ్య, శివ, ప్రసన్న, గురువయ్య, లింగయ్య, కేశవులు, వెంకటయ్య, తానేష్, సతీష్, జానయ్య, దేవయ్య, బాలశౌరి, లింగయ్య, దుర్గయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలు మరియు పత్తి పొలాల పరిశీలన

కేతేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త):



కేతేపల్లి గ్రామంలో నేరుగా విత్తిన వరి పొలాలు మరియు పత్తి పొలాలను పరిశీలించటం జరిగింది. పత్తి పంటలో గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపును గుర్తిస్తే ఎకరానికి క్విజాలోఫోస్ ఇ ఇథైల్ 400ఎంఎల్ మరియు పైరితాయో బ్యాక్ సోడియం 250ఎంఎల్‌ను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా ప్రస్తుతం రసంపీల్చు పురుగులను గమనించటం జరిగింది. నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6యంఎల్/ఎల్‌ఐటి పిచికారి చేయగలరు. ఈ క్షేత్ర పర్యటనలో రైతులు రాము, లక్ష్మణ్, సైదులు, ఫణి, ఏఓ పురుషోత్తం పాల్గొన్నారు.

# సాగర్ గురుకుల పాఠశాలలో ఎన్‌సిసి క్యాండెట్స్ ఎంపిక

నాగార్జునసాగర్ జూలై 15 (ప్రభాతవార్త): నాగార్జున సాగర్ బిసి గురుకుల పాఠశాలలో 31(టి) ఎన్‌సిసి బెటా లియన్ నల్లగొండ పిఐ అధికారులు నాయబ్ సుబేదార్ సోహన్ లాల్, హవల్దార్, డి.సి. నా యుడు, హవల్దార్ మాన్ ఆధ్వర్యంలో జూనియర్ క్యాండెట్ల ఎంపికను శనివారం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ రెండు సంవత్సరాల ఎన్‌సిసి శిక్షణ పూర్తి చేసుకున్న సీనియర్ క్యాండెట్స్‌కు పాస్ అవుట్ ఏ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నూట ఒక్క మంది విద్యార్థులను ఎన్‌సిసికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సిసి వెంకటేశం, మహేష్ ఏటిపి రమేష్ పాల్గొన్నారు.






# బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నాగార్జునసాగర్ జూలై 15 (ప్రభాతవార్త): నాగార్జున సాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023 24 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ. బి.కాం., బిఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్రచారి తెలిపారు. ఖాళీగా ఉన్న దరఖాస్తులు సమర్పించి అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. కేవలం బాలురకు మాత్రమే ఈ అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు చక్కటి హాస్టల్ వసతి, భోజనం సదుపాయాలు, ఉచిత పుస్తకాలు, దుస్తులు కల్పించడం జరుగుతుందని ప్రిన్సిపల్ రవీంద్రచారి తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పాఠశాల అభివృద్ధికి పాటుపడడం మంచి శుభపరిణామం

పెద్దపూర, జూలై 15 (ప్రభాతవార్త):



పోతునూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ హెడ్మాస్టర్‌గా అవార్డు వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పుర(ప్రముఖులందరూ కలిసి స్థానిక రామాలయంలో ప్రధానో పాధ్యాయులు బానోతు సక్రునాయక్‌ను సన్మానించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి పాటుపడడం విద్యార్థులు నమోదు పెంచడం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ ప్రజలతో మమేకమై పాఠశాల అభివృద్ధి గురించి ఆలోచించడం చాలా శుభపరిణామమని మాజీ సర్పంచ్ గునమోని జంగయ్య, పొదిళ్ల నరసింహ కొనియాడారు. ఇంకా భవిష్యత్తులో మంచి బహుమతులు అవార్డులు రావాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జంగయ్య, నరసింహ, ఎంపిటిసి తరి లక్ష్మమ్మ, వెంకటయ్య, ఉప సర్పంచ్ పెండ్యాల లక్ష్మమ్మజనార్దన్‌రావు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, గ్రామ పెద్దలు పెండ్యాల కొండల్‌రావు, గుణమని శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ పొదిళ్ల శ్రీను, గుణబోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, యాదగిరి, సైదులు, ఉపాధ్యాయులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మెన్

తిరుమలగిరి 15 (ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న ఓసా వెంకన్న ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని మున్సిపాల్టీ చైర్మెన్ పోత రాజు రజిని రాజశేఖర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట సాని టరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, బిల్ కలెక్టర్లు ఉమేష్, మహేష్, పరుశ రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతు భీమాలో ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ పమేలా



భువనగిరి, ప్రభాతవార్త : ప్రతి గుంటలో సాగుచేయబడిన పంటను ఖచ్చితంగా నమోదు చేయాలని, రైతు భీమాలో ప్రతి రైతు నమోదు అయ్యేలా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో ఆమె సమావేశమై పంటల నమోదు, రైతు భీమా, ఎరువుల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఇప్పటి వరకు జిల్లాలో 1,40,482ఎకరాలలో పంటల నమోదు జరిగిందని, 59,374 ఎకరాలలో వరినాట్లు పూర్తి అయ్యాయని, 72,625 ఎకరాలలో పత్తి, 677 ఎకరాలలో కందులు, 16,053 ఎకరాలలో పండ్లు, కూరగాయలు వేయడం జరిగిందని, ఇంకా 1.62లక్షల ఎకరాలలో వరి నాట్లు వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 56,296 ఎకరాలలో పంట నమోదును ఆన్‌లైన్ చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రతి గుంటలో సాగు చేయబడిన పంట వివరాలు నమోదు చేయాలని, సబ్ సర్వే నెంబర్ ప్రకారం నమోదు చేయాలని, పంట వేశాక 4 వారాలలోపు నమోదు పూర్తి చేయాలని తెలిపారు. పట్టాదారు పుస్తకం పొందని రైతులను గుర్తించి సర్వే నెంబర్, రైతు వారీగా ఆధార్ వారిగా ఆన్‌లైన్ నమోదు చేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వచ్చే ఆగష్టు 15లోగా పంటలు నమోదు పూర్తి చేయాలని ఏడీఏలు, ఏవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. వచ్చే ఆగష్టు 5లోగా అర్హులైన ప్రతి రైతును భీమా పథకంలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2,66,881 మంది రైతులు ఉన్నారని, వీరిలో గత సంవత్సరం 1,15,,905 మంది రైతులు రెన్యువల్ అయ్యారని, పాస్ బుక్ పొంది రెన్యువల్ చేయించుకొని రైతులు 57,826 మంది ఉన్నారని, వీరందరికి రైతు భీమా వర్తించేలా వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టి ప్రతి రైతును నమోదు చేయాలని, రైతు వేదికలలో రైతు భీమా చేయించుకుని రైతుల వివరాలను ప్రదర్శించాలని, వ్యవసాయ విస్తరణాధికారులు రోజు వారి టార్గెట్ నిర్ణయించుకుని పనిచేయాలని, సన్న, చిన్న కారు రైతులు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇచ్చి నమోదు చేయాలని 14.08.1964 నుండి 14.08.2005లోపు జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ ప్రామాణికమని తెలిపారు. ఈ వంట సీజన్‌లో ఎరువులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ నెలాఖరు వరకు సంబంధించి 7010 మెట్రిక్ టన్నుల యూరియాకు 9584 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, డీఏపీ సంబంధించి 3575 మెట్రిక్ టన్నులను గాను, 1972మెట్రిక్ టన్నుల ఉందని, పోటాష్ సంబంధించి 1062 మెట్రిక్ టన్నులకు గాను 344 మెట్రిక్ టన్నులు ఉందని, కాంప్లెక్స్ సంబంధించి 4925 మెట్రిక్ టన్నులకు గాను 6016 మెట్రిక్ టన్నులు ఉందని, స్టాక్ అవసరాన్ని బట్టి వెంటనే తెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మాలని, ఎరువుల స్టాక్ వివరాలు ఏఈవోలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎరువుల అమ్మకం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ నీలిమ, వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.



# ఇరువర్గాలకు రిమాండ్‌కు తరలింపు





అడ్డగూడూరు 15 ప్రభాతవార్త : అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామానికి చెందిన గత నెల 7వ తేదిన ఇరువర్గాలు భూ తగాదా విషయంలో గొడ్డళ్లతో దాడి చేసుకున్న వారిని శనివారం ఎస్ఐ నాగరాజు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన మార్త వీరయ్య, మార్త సైదులు ఇద్దరు అన్నదమ్ముళ్లు 11 గుంటల భూమి కోసం జూన్ 7న ఒకరిపై ఒకరు గొడ్డళ్లతో దాడి చేసుకోగా తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఆసుపత్రికి తరలించి వైద్యం చేసిన అనంతరం వీరిపై ఐపిసి 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నల్గొండ జైలుకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఇరువర్గాలు ఘర్షణ పడడం వల్ల 10 లక్షల వరకు వైద్య ఖర్చులైనట్లు ఆయన చెప్పారు. ఏదైన సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని తొందరపాటు చర్య వల్ల ఆర్థికంగా మానసికంగా బాధపడాల్సి వస్తుందని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరల ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.



# రియల్ దందాలో స్మశాన వాటిక కబ్జా



-తిరగబడిన ప్రజలు పరారైన కబ్జా కోరులు

భువనగిరి, ప్రభాతవార్త : రియల్ ఎస్టేట్ వ్యాపారం భువనగిరి జిల్లాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న నేపథ్యంలో భూములకు రెక్కలు వచ్చి లక్షల నుండి కోట్లకు పెరిగాయి. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బ్రోకర్లు కంటికి ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు, దేవాలయాల భూములు కబ్జా చేయడం రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి కాగితాలు సృష్టించి సబ్ రిజిస్టర్ ఆఫీసులో లక్షల రూపాయలు లంచాలు వెదజల్లి కోట్ల రూపాయల భూములను తమవసం చేసుకుంటున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వారి అనుచరులు వారి మద్దతు దారులు విచ్చలవిడిగా ఈ దందాలను కొనసాగినుత్న్నట్లు. ఆఖరికి స్మశాన వాటికలో ఉండే గోరీలను తొలగించి వాటిని కూడా వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారు. భువనగిరి పట్టణంలో 17వ వార్డులో గత 120 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికలో దాదాపు 10 కులాల వారు వారి వారి కుటుంబంలో ఎవరైతే చనిపోతే వారికి అక్కడ ఖననం చేసి వారికి గుర్తుగా గోరీలను నేర్పించుకుంటారు. అంటే స్మశాన వాటిక స్థలంపై కన్నేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది గుండాలతో కలిసి జేసీబీలతో గోరీలను తొలగించి స్మశాన వాటికను కబ్జా చేశారు. భూమిని చదును చేసి ప్లాట్లుగా అమ్మడం మొదలుపెట్టారు. శుక్రవారం 17వ వార్డులో ఓ వ్యక్తి చనిపోగా దహనం చేయడానికి స్మశాన వాటిక స్థలానికి వెళ్లగా అక్కడ వైకుంఠ దామం కనిపించడం లేదు, గోరీలు లేవు. పూర్తిగా చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుంది. ఇది చూసిన వార్డు కౌన్సిలర్ చిన్న స్వాతిమహేష్, కదారి ఉమాదేవి, వినోద్ గంటిపాక జంగయ్య, నాయన కృష్ణారెడ్డి, సత్యంరెడ్డి, ప్రసాద్, యాదగిరిశంకర్, జగన్, శ్రీను, దశరథ, వార్డు ప్రజలు తీవ్ర దిగ్భ్రంతి గురయ్యారు. స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తారా అంటూ అక్కడున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల అనుచరులను నిలదీసి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వ్యక్తి శరీరాన్ని కబ్జాకు గురైన స్థలంలోనే ఖననం చేసి దహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వార్డు ప్రజలందరూ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి స్మశాన వాటికను రక్షించి కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఫిర్యాదు చేశారు.





# నేడు రాజాపేటలో అభివృద్ధి, సంక్షేమ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

-నాగిర్తి రాజిరెడ్డి



రాజాపేట ప్రభాతవార్త: ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి తెలిపారు. శనివారం రాజాపేటలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు చెప్పారు. రాజాపేట మండలంలోని సింగారం గ్రామంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును ప్రారంభిస్తారని, మల్లగూడెం గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనమునకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అనంతరం రాజాపేట మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నూతన భవనమునకు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. రాజాపేట బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరై పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరలన సందిల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి, చింతలపూరి వెంకట్రామిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు గౌట లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, జాల సర్పం గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కరుణాకర్‌రెడ్డి, చెరుకు కనకయ్య, గొడుగు రాజు, బెళ్ల బిక్షపతి గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, ఆడెపు శ్రీశైలం, పెరుమాండ్ల కిషన్, ఇంజ నరసయ్య, ఎస్‌కే.కరీం, గజ్జల రాజు, ఎర్రగోకుల రాజు, సంఘీ ఉపేందర్, మన్నె ప్రభాకర్, గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.